# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 10 సంచిక :177 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: శుక్రవారం 19-09-2025 పేజీలు:4 వెల: 2.00


## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్‌బరస్ట్.. 10 మంది గల్లంతు

ఉత్తరాఖండ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కుంభవృష్టి కురుస్తోన్న విషయం తెలిసిందే. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. ఇప్పటికే వచ్చిన వర్షాలు, వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పుడు తాజాగా అక్కడ మరోసారి వర్షం బీభత్సం సృష్టించింది. చమోలి జిల్లాలోని నందా నగర్‌లో బుధవారం రాత్రి మేఘవిస్ఫోటనం కారణంగా వరదలు సంభవించాయి. ఈ వరదలకు 10 మంది గల్లంతయ్యారు. గల్లంతైన 10 మందిలో కుంత్రి లగా ఫాలి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు, సర్పానికి చెందిన వారు ఇద్దరు, దుర్మా ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. ఇక ఈ వరదలకు ఆరు భవనాలు కొట్టుకుపోయాయి రంగంలోకి దిగిన రెస్క్యూ టీమ్ శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరు వ్యక్తులను రక్షించింది. ఆ ప్రాంతంలో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపడుతోంది. కాగా, రెండు రోజుల క్రితం రాజధాని డెహ్రాడూన్ లో క్లౌడ్‌బరస్ట్ కారణంగా వరదలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ వరదలకు 15 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గల్లంతయ్యారు.

## బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా.. కేటీఆర్‌కి పొంగులేటి సవాల్!



హైదరాబాద్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగులేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు వచ్చాయో.. స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఖమ్మం రూరల్ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి మళ్లీ ఎలా గెలుస్తారో చూద్దాం అని అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఎంత కష్టపడుతున్నారో అందరికీ తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు కనిపించనిది, వినిపించనిది.. ప్రతిపక్షంలో కనిపిస్తుంది అంటే విడ్డూరం, హాస్యాస్పదంఆ ఉంది. విభజన సమయంలో రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రధాన పార్టీ కాంగ్రెస్. నాడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింది. మా ప్రభుత్వం పేదోళ్లకు సంక్షేమ పథకాలు ఇస్తుంటే కొంతమంది విషం కక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకు?. కమిషన్‌లు వచ్చే కాళేశ్వరం కట్టాలనుకున్నారు కానీ.. పేదోడికి డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎందుకు అనుకోలేదు. పేదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు. పాముకు కోరల్లో మాత్రమే విషం ఉంటే.. మీకు ఒళ్ళంతా విషం ఉంటుంది. రెండు పర్యాయాలు మీకు బుద్ధి చెప్పారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీకు బుద్ధి చెప్పాలి' అని పొంగులేటి ఫైర్ అయ్యారు. మీ కుటుంబ సమస్యను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. మీ సోదరిమణి (కేటీఆర్‌ను ఉద్దేశించి) సమస్య, మీ బిడ్డ సమస్య (కేసీఆర్‌ను ఉద్దేశించి)ను మా సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే యత్నం చేస్తున్నారు. మొన్న ట్విట్టర్ టిల్లు ఏదో మాట్లాడుతున్నాడు. మూడున్నర సంవత్సరాల తర్వాత ఎన్నికల గురించి కాదు మాట్లాడేది.. ప్రస్తుతం ఏం జరుగుతుందో తెలుసుకో. మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు, దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, విషన్ గురించి నేను మాట్లాడను. కేటీఆర్.. ముందుగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచి చూడు. బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా, ఫారిన్ వెళ్తావా చూడాలి. జూబ్లీహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు. మీ దయ దాక్షిణ్యాలతో ఎవరు బిఫామ్ తీసుకోలేదు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసినా ఏమి చేయలేకపోయాడు, నువ్వెంత బచ్చాగాడివి. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదు, ఇచ్చిన మాట కోసం నిలబడి నెరవేర్చే పార్టీ. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరు. తల కిందులూ పెట్టిన పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు వచ్చాయో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే సీట్లు వస్తాయి' అని పొంగులేటి అన్నారు.

## లక్షల ఓట్లు తొలగించారు ..ఈసీపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ,ఓటు చోరీపై హైడ్రోజన్ బాంబ్ పేలుస్తానంటూ ఇప్పటికే ప్రకటించిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా దీనిపై మీడియా ముందుకు వచ్చారు. ఈసీపై ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న వారిని ఈసీ కాపాడుతుందన్నారు రాహుల్. ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై ఆయన తీవ్రమైన ఆరోపణలు చేశారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్ష ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఒక పద్ధతి ప్రకారం దాడులు జరుగుతున్నాయన్నారు. ఓటర్ల జాబితా నుండి లక్షలాది మంది పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్షాలకు ఎక్కువగా ఓటు వేసే దళితులు, గిరిజనులు, మైనారిటీలు మరియు లు వంటి నిర్దిష్ట వర్గాలను ప్రత్యేకంగా గుర్తించారని ఆయన అన్నారు. 100% ఆధారాలు ఉన్నాయి. తాను చేస్తున్న ఆరోపణలకు 100% ఆధారాలు ఉన్నాయని రాహుల్ చెప్పారు. కర్ణాటకలో ఓట్లు తొలగించేందుకు ఇతర రాష్ట్రాల ఫోన్ నెంబర్లు ఉపయోగించారన్న రాహుల్.. ఆ ఫోన్ నెంబర్లు ఎవరివి .. వాటిని ఎవరు ఆపరేట్ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సూర్యకాంత్ పేరుతో 12 నిమిషాల వ్యవధిలో14 దరఖాస్తులు వెళ్లాయని రాహుల్ గాంధీ అన్నారు. ఓట్లు తొలగించేందుకు కొందరు వ్యవస్థను హైజాక్ చేస్తున్నారని, ఓట్లు తొలగింపు వివరాలు ఇవ్వాలని కర్ణాటక సిఐడి కోరిన ఈసీ స్పందించలేదని రాహుల్ తన ప్రసంగంలో వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్న బూత్‌లలో ఈ అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. 12 ఓట్లను తొలగించడానికి గోదాబాయి పేరుతో నకిలీ లాగిన్‌ను ఉపయోగించారని ఆరోపించారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో 6,018 మంది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని రాహుల్ అన్నారు. కర్ణాటకతో పాటుగా మహారాష్ట్ర, హర్యానా,యూపీలలో కూడా ఇదే తరహా ఓట్ల చోరీ జరిగిందన్నారు రాహుల్. వారంలోపు ఓటు తొలగింపు వివరాలను అందించాలని రాహుల్ గాంధీ ఈసీని డిమాండ్ చేశారు. ఓటర్ల తొలగింపు వివరాలను అందించకుండా ఎన్నికల సంఘంప్రజాస్వామ్య హంతకులను సమర్థిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు,

## పాక్-సౌదీ రక్షణ ఒప్పందంపై స్పందించిన భారత్



సెంట్రల్ డెస్క్:పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ సౌదీ అరేబియాలో పర్యటించారు. ఇక రియాద్‌లో సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో షరీఫ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాలు రక్షణ ఒప్పందం చేసుకున్నాయి. పరస్పరం రక్షణ ఒప్పందంపై సంతకాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందం యొక్క ఉద్దేశం.. ఏ దేశంపైనైనా దాడి జరిగితే.. రెండు దేశాల మధ్య జరిగిన దురాక్రమణగా పరిగణించబడుతుందని ప్రకటించాయి. అప్పుడు రెండు దేశాలు కలిసి.. శత్రువుపై దాడి చేయడమే ఒప్పందం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ ఒప్పందం సందర్భంగా దిగిన ఫొటోలో పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ కూడా ఉన్నాడు. తాజాగా పాక్-సౌదీ రక్షణ ఒప్పందంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ ఒప్పందంపై అధ్యయనం చేస్తున్నట్లుగా ప్రకటించింది. జాతీయ ప్రయోజనాలు కాపాడటానికి, అన్ని రంగాల్లో సమగ్ర జాతీయ భద్రత కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మీడియా ప్రశ్నకు విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇరు దేశాల ఒప్పందాన్ని అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంది. సౌదీ క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ బుధవారం రియాద్‌ను సందర్శించారు. రియాద్‌లోని అల్-యమామా ప్యాలెస్‌లో షరీఫ్‌ను సౌదీ యువరాజు కలిశారు. రెండు దేశాల మధ్య చారిత్రాత్మక, వ్యూహాత్మక సంబంధాలు సమీక్షించినట్లు పేర్కొన్నాయి. ఈ రెండు దేశాల మధ్య దాదాపు 8 దశాబ్దాలుగా చారిత్రాత్మక భాగస్వామ్యం కొనసాగుతోంది. తాజా ఒప్పందం.. సోదరభావం.. ఇస్లామిక్ సంఘీభావం, అలాగే భాగస్వామ్య వ్యూహాత్మకం, రక్షణ సహకారానికి ఆధారపడి ఉందని ఉమ్మడి ప్రకటనలో పేర్కొంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారతదేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్-సౌదీ రక్షణ ఒప్పందం చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. పైగా ఒక దేశంపై దాడి చేస్తే.. రెండు దేశాలపై దాడి చేసినట్లుగా భావించి.. రెండు దేశాల కలిసి శత్రువుపై దాడి చేయాలనేది కొత్త ఒప్పందం యొక్క ఉద్దేశం. వాస్తవంగా భారత్-సౌదీ మధ్య కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. ఇరు దేశాల మధ్య రియాద్‌లో ద్వైపాక్షిక సంబంధాలు కూడా జరిగాయి. మోడీ మూడు సార్లు సౌదీకి వెళ్లారు. 2016లో సౌదీ అరేబియా అత్యున్నత పౌర పురస్కారం అయిన కింగ్ అబ్దుల్ అజీజ్ సాష్‌ను మోడీకి ప్రదానం చేశారు. భారతదేశం ఇప్పుడు సౌదీకి రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కూడా ఉంది. ఇక ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రధాని మోడీ రియాద్ పర్యటన సందర్భంగా పహల్గామ్ ఉగ్రదాడిని సౌదీ ఖండించింది. ఏ కారణం చేతనైనా ఉగ్ర దాడిని సమర్థించేది లేదని సౌదీ ప్రకటించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని కూడా సౌదీ ఖండించింది. కానీ తాజాగా పాక్‌తో రక్షణ ఒప్పందం చేసుకోవడం వెనుక ఉన్న ఉద్దేశం ఏంటో..!

## భారత్ తో సహా ఆ దేశాలన్నీ డ్రగ్స్ ఉత్పత్తి కేంద్రాలు..ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



వాషింగ్టన్:భారత్ పై సంచలన ఆరోపణలు చేసారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. ఇండియాతో సహా 23 దేశాలు డ్రగ్స్ ఉత్పత్తి చేస్తున్నాయని..రవాణా స్థావరాలుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. భారత్ తో స్నేహం తిరిగి పెంపొందించేందుకు ప్రయత్నాలు చేస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్...ఇండియా మీద ఉన్న కక్షను మాత్రం వదిలిపెట్టడం లేదు. సమయం దొరికినప్పుడల్లా భారత్ ను ఏదో ఒకటి అంటూనే ఉన్నారు. తాజాగా మరోసారి ఇండియాపై నోరు పారేసుకున్నారు. భారత్ తో సహా 23 దేశాలు డ్రగ్స్ ఉత్పత్తి చేస్తున్నాయని..రవాణా స్థావరాలుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. చైనా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లు కూడా ఈ లిస్ట్ లో ఉన్నాయని అన్నారు. ఈ దేశాలన్నీ అక్రమంగా డ్ర గ్స్ ను రవాణా చేస్తూ అమెరికా ప్రజలకు ముప్పుగా మారాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### మాదక ద్రవ్యాలపై యుద్ధం

సోమవారం అమెరికన్ కాంగ్రెస్ కు సమర్పించిన ప్రెసిడెన్షియల్ డిటర్మినేషన్ నివేదికలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ ఆరోపణలను చేశారు. భారత్, పాకిస్థాన్, చైనా, అఫ్గానిస్థాన్, ద బహామాస్, బెలీజ్, బొలీవియా, బర్మా, కొలంబియా, కోస్టారికా, ద డొమినికన్ రిపబ్లిక్, ఈక్వెడార్, ఎల్ సాల్వడార్, గ్వాటెమాలా, హైతీ, హొండురస్,జమైకా,లావోస్,మెక్సికో,నికరాగువ, పనామా, పెరూ, వెనెజువెలా దేశాలు ప్రధానంగా డ్రగ్స్ ను ఉత్పత్తి చేయడంతోపాటు రవాణా చేస్తున్నాయని చెప్పారు. ఈ 23 దేశాల్లో ఆఫ్ఘనిస్తాన్, బొలివీయా, బర్మా, కొలంబియా, వెనిజులా కంట్రీస్...పూర్తిగా హద్దులు దాటాయని ట్రంప్ ఇంతకు ముందే చెప్పారు. ప్రస్తుతం వెనిజులా పై యుద్ధానికి కూడా దిగారు. ఉత్పత్తి, వాణిజ్యం, రవాణాలపై నిషేధం ఉన్నప్పటికీ ఈ దేశాలు మాదక ద్రవ్యాల కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయని ట్రంప్ అన్నారు. సింథటిక్ ఓపియాయిడ్స్, ఫెంటానిల్ లు అమెరికాలో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని చెప్పారు. 18 నుంచి 44 ఏళ్ళ గల అమెరికన్లు డ్రగ్స్ కారణంగా చనిపోతున్నారని లెక్కలు చూపించారు. ఫెంటానిల్ సరఫరాకు ముఖ్యంగా చైనా అతి పెద్ద వనరుగా ఉందని ట్రంప్ ఆరోపించారు. మాదక ద్రవ్యాల ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందడంలో ఆ దేశం ప్రధాన పాత్ర పోషిస్తోందని అన్నారు. దీనిని తాము ఎలా అయినా అడ్డుకుంటామని ట్రంప్ చెప్పారు.

## పునరాలోచన చేసుకోమని చెప్పా.. కవిత రాజీనామాపై స్పందించిన గుత్తా!

హైదరాబాద్,తన రాజీనామాను ఆమోదించమని ఎమ్మెల్సీ కే.కవిత కోరారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఎమోషనల్‌గా రాజీనామా చేశారని, పునరాలోచన చేసుకోమని తాను కవితకు సూచించానని చెప్పారు. కవిత రాజీనామాపై త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటాను అని గుత్తా అన్నారు. నల్లగొండ జిల్లాలో చిట్ చాట్ సందర్భంగా కవిత రాజీనామాపై శాసన మండలి చైర్మన్ స్పందించారు. సొంత పార్టీపై విమర్శలు చేసిన కవితను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. చిట్ చాట్ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పలు విషయాలపై మాట్లాడారు. 'శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ పూర్తి అయ్యే లోపు డిండి నుంచి వృథాగా సముద్రంలో కలిసే నీటిని సద్వినియోగం చేసుకోవాలి. యూరియా సరఫరా విషయంలో ప్రభుత్వ వైఫల్యం లేదు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వ ఆసుపత్రికి ఇచ్చే డబ్బులు ప్రభుత్వ ఆస్పత్రులకు ఇచ్చి అభివృద్ధి చేయాలి.




ప్రభుత్వ విద్య, వైద్యాన్ని ప్రభుత్వమే ప్రైవేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తే.. ప్రైవేట్ సంస్థల బెదిరింపులు తగ్గుతాయి. కుల, మతాల ప్రాతిపదికన రాజకీయ పార్టీల మనుగడ కొనసాగదు' అని స్పష్టం చేశారు.

## అపర చాణక్యుడి స్ట్రాటజీ ఏమిటో !



హైదరాబాద్,రాజకీయం అంటే అంతే మరి. ఉల్టా సీదా అవుతుంది. ఓడలు బళ్ళు అవుతాయి. ఎవరేమిటి అన్నది రాజకీయంలో త్రాస్ తేల్చేస్తుంది. ఎత్తు పల్లాలు చూపిస్తుంది. రాజు లెవరో తరాజులు ఎవరో కూడా కచ్చితంగా తేడా చూపించి మరీ ప్లేస్ డిసైడ్ చేస్తుంది. ఈ దెబ్బకు సైడ్ అయిన వారికి మంచి రోజులు రావా అంటే వస్తాయి. కానీ ఓపిక పట్టాలి. అప్పటి వరకూ ఎంతటి వారికైనా అజ్ఞాత వాసం తప్పదంతే. ఇదంతా ఎందుకు అంటే తెలంగాణాను ఒక నాడు తన గొంతుతో ఒక్కటి చేసి మాటతో ఏకత్రాటిపైకి నడిపి ఢిల్లీని గల్లీని గడగడలాడించిన తెలంగాణా ఉద్దండ పిండం అయినా గురించి చెప్పడానికే.

### రెండేళ్ళుగా కేరాఫ్ ఫాం హౌస్ గా :

కేసీఆర్ 2023 చివరిలో జరిగిన ఎన్నికల మీద చాలా ఆశలు పెట్టుకున్నారు. ఆరు నూరు కావచ్చు కానీ గెలుపు మాత్రం తనదే అని గట్టిగా నమ్మారు అవతల వైపు సీఎం అభ్యర్థిగా ఉన్న వారు కూడా తనకు సరిసాటి కారని జనం కూడా తన కళ్ళ జోడు నుంచే చూసి తీర్పు తనకే అనుకూలంగా చెబుతారని కూడా పెద్ద అంచనావే కట్టారు. కానీ ఈవీఎంలు చూస్తే సీన్ రివర్స్ అయింది. విపక్షంలోకి బీఆర్ఎస్ వచ్చింది రేవంత్ రెడ్డి సీఎం అయిపోయారు. మంత్రిగా కూడా చేయని రేవంత్ ఈ విధంగా ముఖ్యమంత్రి అవుతారని గులాబీ బాస్ అనుకోక పోవచ్చు కలలో కూడా ఊహించ లేకపోవచ్చు కానీ అదే ప్రజాస్వామ్యం గొప్పదనం అంటేను మరీ.

### గ్రాఫ్ చూస్తే అలా :

కేసీఆర్ ఎర్రవెల్లి ఫాం హౌస్ లో ఉన్నారు పోనీ ప్రశాంతగా ఏమైనా ఉన్నారా అంటే లేదుగా అన్నదే బదులు వస్తుంది. కుమార్తె కవిత లిక్కర్ కేసులో అరెస్టు అయి అయిదారు నెలలు ఢిల్లీలో జైలులో ఉన్నారు. అలా మొదలైన షాకులు ఆ తరువాత మితిమీరాయి, శృతి మించాయి. అది కాస్తా చివరికి కాళేశ్వరం ప్రాజెక్ట్ దాకా వ్యవహారం వచ్చింది. సీబీఐకి ఈ కేసుని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. మరో వైపు చూస్తే కవిత బీఆర్ఎస్ కే ఎదురు నిలిచి పార్టీకి దూరం అయ్యారు. ఇంకో వైపు సొంత పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి జంప్ చేశారు. ఇలా రెండేళ్ళలో ఏ మాత్రం గ్రాఫ్ పెరగకపోగా మరిన్ని ఇబ్బందులు వస్తున్నాయని విశ్లేషణలు ఉన్నాయి.

### వేరే జైలు ఎందుకు అంటూ :

ఇంకో వైపు కేసీఆర్ ని వేరేగా అరెస్ట్ చేసి జైలులో ఎందుకు పెట్టాలి అని ఆ మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందు ప్రశ్నించారు. ఆయన తనకు తానుగా స్వీయ నిర్బంధనంలోకి వెళ్లి ఫాం హౌస్ లో ఉంటున్నారు కదా అని సెటైర్లు పేల్చారు. జనాలకు అధికారానికి దూరం అయిన ఆయనకు అంతకంటే శిక్ష వేరే ఎందుకు అని ఒక విధంగా గట్టిగానే గుచ్చేశారు. అది కూడా పెద్దాయనకు బాధే కదా అని అంటున్నారు.

### సరైన టైం లోనట :

ఇవన్నీ ఇలా ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు ఏప్రిల్ లో జరిగిన పార్టీ రజతోత్సవ వేడుక తరువాత మళ్ళీ జనాలకు ముఖం చూపించలేదు. దాంతో పెద్దాయన ఎపుడు జనంలోకి వస్తారు అన్న చర్చ కూడా సాగుతోంది. దాంతో పాటు చూస్తే కనుక గులాబీ పార్టీ క్యాడర్ కూడా ఆయన బయటకు వస్తే బాగుంటి, ఆ కిక్కే వేరు అని కూడా భావిస్తోంది. అయితే తాజాగా కేటీఆర్ ఒక మాట అయితే చెప్పారు. కేసీఆర్ కి ఎపుడు జనాల్లోకి రావాలో తెలుసు అని అన్నారు. ఆయన సరైన సమయంలోనే జనంలోకి వస్తారు అని అన్నారు.

## కేసీఆర్ హయాంలోనే విద్య, వైద్యానికి పెద్దపీట



హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్‌పల్లి ము న్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట్, పహాడిషరీఫ్‌లోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆమె పరిశీలించారు. ఎర్ర కుంట,జల్‌పల్లి, కమాన్‌వద్ద అర్బన్ హెల్త్‌పోస్ట్ ఆ స్ప త్రికి స్థలాలను పరిశీలించారు. ఈసందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడు తూ,పాఠశాలలో నెల కొన్న సమస్యలపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న స ంకల్పంతో గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. మన ఊరు మన బడి ద్వార ప్రభుత్వం పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. మైనా ర్టీల కోసం 200మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. పేద విద్యార్థు లను ఉన్నత విద్యకు దూరం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించక పోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించిన తర్వాతనే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడంతో చాలా మంది విద్యార్థులు పై చదువులకు వెళ్లలేక పోతున్నారన్నారు. - గతంలో ఆరోగ్య శ్రీ ద్వారా పేదప్రజలకు వైద్యం అందిచడం జరిగిందని, ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రైవేట్ ఆస్పపుత్రుల యజమానులు ప్రకటించారన్నారు.

## సంపాదకీయం

శుక్రవారం 19-09-2025

# పేద రోగులకు పెద్ద ఉపశమనం

దేశంలో నాణ్యమైన చికిత్సలు అందుబాటులో ఉన్నా, వాటికయ్యే వ్యయాన్ని భరించడం చాలామంది రోగులకు పెనుభారమవుతోంది. ఇలాంటి తరుణంలో కేంద్రం తాజాగా ప్రకటించిన జీఎస్టీ తగ్గింపుతో నాన్-క్లినికల్ వ్యయభారం తగ్గే అవకాశముంది. మందులు, వైద్య పరికరాలు, వైద్య పరీక్షలు, బీమా రుసుములు తక్కువ ధరకే అందివస్తాయి. శస్త్రచికిత్సలు, మల్టీస్పెషాలిటీ వైద్యం అవసరమైన రోగులకు ఆర్థికంగా ఎంతో వెసులుబాటు కలుగుతుంది.కేంద్రం తాజాగా ఔషధాలపై జీఎస్టీని 12శాతం నుంచి అయిదు శాతానికి తగ్గించడం ఒక ఎత్తయితే క్యాన్సర్ సహా అరుదైన వ్యాధులకు సంబంధించిన 33రకాల ప్రాణరక్షక మందులపై పన్నును పూర్తిగా తొలగించడం విశేష పరిణామం. దీంతో శస్త్రచికిత్స తరవాత కోలుకునేవారికీ, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికీ, వారాలూ నెలల తరబడి చికిత్స అవసరమయ్యే వారికీ డబ్బులు ఆదా అవుతాయి. డయాగ్నొస్టిక్ కిట్లు, శస్త్రచికిత్సలో ఉపయోగించే ఉపకరణాలు, ఆక్సిజన్, మత్తుమందు... ఇలా ఆపరేషన్ థియేటర్ లోపలా వెలుపలా పర్యవేక్షణకు అవసరమయ్యే ఖర్చంతా అయిదు శాతం జీఎస్టీ పరిధిలోకే వచ్చేసింది. ఆస్పత్రి బిల్లులతో సతమతమయ్యే కుటుంబాలకు ఇది చాలా పెద్ద ఉపశమనం. ఖర్చుకు వెనకాడి శస్త్రచికిత్సను వాయిదా వేసుకోవడమనుకునేవారు సైతం సకాలంలో ఆపరేషన్ చేయించుకోవడానికి వీలు కలుగుతుంది.

వృద్ధులకు ప్రయోజనం

జీఎస్టీ పన్ను సంస్కరణలు ఆస్పత్రుల గోడలను దాటి, కుటుంబాలకు ఆధారమైన ఆర్థిక భద్రతా వలయం వరకూ విస్తరించాయి. ఆరోగ్య బీమా ప్రీమియంపై ఇప్పటివరకు 18శాతం జీఎస్టీ విధించారు. ఇప్పుడు దాన్ని పన్ను పరిధి నుంచి పూర్తిగా తప్పించారు. దానివల్ల ఆరోగ్య బీమా పాలసీలు మరింత మందికి అందివస్తాయి. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలకూ, సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు అవసరమయ్యే వృద్ధులకూ ఎంతో ప్రయోజనం ఒనగూడుతుంది. కాబట్టి, ఆస్పత్రులు కూడా రోగులకు బిల్లులు చెల్లించగలుగుతారా అన్న అనుమానమే లేకుండా, పూర్తి విశ్వాసంతో వైద్యం అందించగలుగుతాయి. బీమా కలిగిన రోగులు- శస్త్రచికిత్స, ఐసీయూ, ఉపకరణాల కోసం ఆస్పత్రులు భారీగా బిల్లులు వేస్తాయన్న ఆందోళన లేకుండా ధీమాగా ఉండగలుగుతారు.జీఎస్టీ సంస్కరణల పుణ్యమాని రోగులు నాణ్యమైన వైద్య పరికరాలను ఎంపిక చేసుకోగలుగుతారు. చాలా సందర్భాల్లో రోగులు అధిక పన్నులను భరించలేక, అయిష్టంగానే తక్కువ ధరకు లభించే ఇంప్లాంట్లు(శరీరంలో అమర్చే పరికరాలు), శస్త్రచికిత్సల్లో ఉపయోగించే ఉపకరణాలను ఎంచుకుంటారు. ఇప్పుడు వీటిపై జీఎస్టీని అయిదు శాతానికి తగ్గించడం వల్ల నాణ్యమైన వైద్య పరికరాల ధరలు దిగివస్తాయి. తద్వారా కీళ్ల మార్పిడి, ట్రామా సర్జరీ, గుండె సంబంధిత చికిత్స చేయించుకునే చాలామంది నాణ్యమైన ఉపకరణాలను ఎంపిక చేసుకుని, త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.అయితే, ఈ ప్రయోజనాన్ని రోగులకు చేర్చడమే ఇప్పుడు మన ముందున్న సవాలు. ఇలాంటి సంస్కరణతో వచ్చే ప్రమాదమేంటంటే- పన్ను తగ్గింపు ప్రయోజనాన్ని సరఫరాదారులే గ్రహించడమో, పాలనాపరమైన అసమర్థత వల్ల అవసరంలో ఉన్నవారికి అది అందకపోవడమో జరుగుతుంది. కాబట్టి, ఆస్పత్రుల్లోని కొనుగోలు బృందాలు సరఫరాదారులతో చర్చించి కొత్త పన్ను మార్పులు ప్రతిబింబించేలా జాగ్రత్త వహించాలి. ఆస్పత్రుల బిల్లింగ్ వ్యవస్థలోనూ మార్పులు తీసుకొచ్చి పన్ను తగ్గింపు ప్రయోజనాన్ని రోగులకు అందించాలి. ఆరోగ్య బీమా సంస్థలు సైతం తక్కువ ప్రీమియంతో విస్తృత కవరేజీ అవకాశాన్ని కల్పించాలి. తాజా పన్ను సంస్కరణలు ప్రభుత్వ బీమా పథకాల విస్తరణకూ దోహదపడతాయి. దీనికితోడు ప్రైవేటు ఆరోగ్య బీమా పథకాలపై జీఎస్టీని రద్దు చేయడం వల్ల- ప్రజలకు ద్వివిధ ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది. వ్యాధులు రావడానికి ఎక్కువ ఆస్కారమున్న పేదలు ప్రభుత్వ బీమా ద్వారా మరింత ప్రయోజనం పొందగలుగుతారు. మిగతావారు, దీనితో పాటు ప్రైవేటు బీమా సదుపాయాన్నీ వినియోగించుకోగలుగుతారు.

అదే అసలు బాధ్యత...

జీఎస్టీ సంస్కరణలను సమర్థంగా అమలు చేయగలిగితే- దేశమంతటికీ ఆరోగ్య సంరక్షణ భద్రతా ఛత్రాన్ని విస్తరించే అవకాశం కలుగుతుంది. ఖర్చుకు వెనకాడి చాలామంది రోగులు శస్త్రచికిత్సలకు ముందుకు రారు. దానివల్ల అనారోగ్య పరిస్థితి మరింత దిగజారి, పేలవమైన ఫలితాలు వస్తుంటాయి. అయితే, నాన్-క్లినికల్ వ్యయాన్ని తగ్గించే చర్యల వల్ల ముందస్తు చికిత్సలకు ఆస్కారమేర్పడి మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా, సర్జన్లు ఖర్చును అడ్డంకిగా భావించకుండా రోగులకు సకాలంలో సరైన సాంకేతికతలను ఉపయోగించి నాణ్యమైన వైద్యం అందించగలుగుతారు. వైద్యులూ నిర్వాహకులూ బీమా సంస్థల విధానకర్తలపై ఇప్పుడున్న అసలైన బాధ్యత- పన్ను తగ్గింపు ప్రయోజనాలను ఆచరణలో పెట్టడమే. ఈ విషయంలో విజయం సాధించగలిగితే- ప్రతి భారతీయుడికీ తక్కువ ఖర్చుకే నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందుబాటులో ఉంచాలన్న దీర్ఘకాలిక స్వప్నం నిజమవుతుంది.

# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

న్యూఢిల్లీ,ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి.అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగించాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతున్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం



దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్దంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వం లోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించుకుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు. అందుకు ఇదే తగిన సమయం. ప్రజలకు కూడా అక్కర్లేని గవర్నర్ వ్యవస్థ ఉన్నా ఒక్కటే..లేకున్నా ఒక్కటే అని గుర్తించాలి.

# 21 పితృ అమావాస్యరోజు సూర్య గ్రహణం

యాదగిరిగుట్ట,ఒక సంవత్సరంలో సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం రావడం అనేది సహజం. అయితే ఇప్పటికే రెండు చంద్రగ్రహణాలు ఏర్పడగా, ఒక సూర్యగ్రహణం ఏర్పడింది. అలాగే సెప్టెంబర్ 21న రెడో సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇక గ్రహణం ప్రతి దానిపై ప్రభావం చూపిస్తుంది. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంటారు. అయితే ఈ నెల 21న ఏర్పడే సూర్య గ్రహణం 12 రాశుల పై తన ప్రభావం చూపుతుందని అంటున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి దీని ప్రభావం మన దేశంపై ఉండదు. కానీ ఇది 12 రాశులను మాత్రం తప్పకుండా ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు పండితులు. ముఖ్యంగా కొన్ని రాశుల వారికి సూర్యగ్రహం అదృష్టాన్ని తీసుకొస్తుందంట.జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. మహాలయ అమావాస్య, పితృ అమావాస్య రోజున రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఇది రాత్రి 11గంటలకు ప్రారంభమైన, తెల్ల వారుజామున 3 : 24 గంటలకు ముగుస్తుంది. ఈ సూర్యగ్రహణం కన్యారాశిలో ఏర్పడగా, ఆ సమయంలో శని తిరోగమనంలో ఉంటాడు. దీని వలన మూడు రాశుల వారికి కోట్లలో సంపద రావడం ఖాయం అంటున్నారు పండితులు. సింహరాశి వారికి సూర్యగ్రహణం వలన అదృష్టం కలిసి వస్తుంది. వీరి సంపద రెట్టింపు అయ్యే ఛాన్స్ ఎక్కువగా ఉంది. ఊహించని స్థాయిలో డబ్బులు సంపాదిస్తారు. ఆర్థికంగా కలిసి రావడంతో వీరి ఆనందానికి అవధులు ఉండవు. ఏ పని చేసినా కలిసి వస్తుంది. ఈ రాశి వారికి ఈ సమయంలో పట్టిందల్లా బంగారమే కానున్నది. కుంభ రాశి వారికి చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బాగుంటు- ంది. ఉద్యోగంలో ఉన్న వారికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఇంటా బయట సానుకూల ప్రభావం ఉంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. చాలా ఆనందంగా గడుపుతారు. తుల రాశి వారికి సూర్యగ్రహణం ప్రభావంతో చాలా బాగుటుంది.

# జీఎస్టీ రెండు శ్లాబులకు కుదింపు

విశాఖపట్నం, జీఎస్టీ సంస్కరణల మీద ప్రధాని మోడీ ప్రకటన చేసిన నెల రోజుల వ్యవధిలోనే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దాన్ని సుసాధ్యం చేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సంస్కరణలను అన్ని పార్టీలు ముక్తకంఠంతో ఆమోదించడం సక్సెస్ కి ఉదాహరణ అన్నారు. రెండు స్లాబ్స్ విధానం అమలు చేయడం ఈజీ వ్యవహారం కాదు.. దాని వెనుక విస్తృతమైన కృషి దాగి ఉందన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ టిపికల్ ఇండియన్ మదర్ అని ప్రసంశించారు. ఎక్కడ ఖర్చు పెట్టాలో.. ఎక్కడ నియంత్రించాలో తెలిసిన సీతారామన్ అద్భుతమైన పద్ధతిని ప్రతిపాదించి అమలు చేస్తున్నారని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. అయితే, విభిన్నపార్టీలు రాజకీయ వైరుధ్యాలతో పని చేస్తున్నప్పటికీ, జీఎస్టీ సంస్కరణల విషయంలో భిన్నాభిప్రాయాలు లేకుండా వ్యవహరించారు అని పయ్యావుల కేశవ్ చెప్పుకొచ్చారు. ఫైనాన్స్ మంత్రి దగ్గర అందరూ లాబీయింగ్ చేస్తే పేద వాళ్ల కోసం లాబీయింగ్ చేసిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ.. ఎన్నికల ముందు రేట్లు- తగ్గించడం చూస్తాం.. కానీ, దేశం కోసం పని చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వం నిత్యం సంస్కరణ విధానంలో పని చేస్తుంది అన్నారు. ఃఘాఃఊ లకు క్రెడిట్ గ్యారెంటీస్ సహా కీలక విధానాలు అమలు చేస్తున్నారు అని ఆర్థిక మంత్రి కేశవ్ తెలిపారు.

# తెలంగాణలో యూరియా రగడకు ముగింపు ఎప్పుడు? తప్పెక్కడ జరిగింది?



హైదరాబాద్,యూరియా కొరత సమస్యతో తెలంగాణ రాష్ట్ర రైతాంగం రెండు నెలలుగా రగులుతున్నది. వానకాలం (ఖరీఫ్) సీజన్ కావడంతో ఊరూ వాడా యూరియాపైనే చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో 75 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉండటంతో ఇదొక ప్రధాన సమస్యగా మారింది. ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసిన రైతాంగం ప్రత్యేక తెలంగాణ వచ్చిన తరువాత తొలిసారి ఇంత పెద్ద ఎత్తున రోడ్డెక్కడానికి యూరియా కారణం కావడం గమనార్హం. మండల కేంద్రాల్లో తెల్లవారుజాము నుంచే తమ చెప్పులు, కందువాలను క్యూ లైన్లలో పెడుతున్న దృశ్యాలు నిత్యకృత్యం అవుతున్నాయి. ఎండల ధాటికి తాళలేక కొందరు సొమ్మసొల్లి పడిపోగా, రెండు రోజుల క్రితం మహబూబాబ్ జిల్లాలో ఇద్దరు రైతులు యూరియా కోసం బయలుదేరి మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురైన చనిపోయారు. అదే జిల్లాలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సైతం క్యూ లో నిల్చున్నారు. నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే వద్ద పనిచేస్తున్న గన్ మెన్ యూరియా కోసం బెదిరింపులకు దిగడంపై జిల్లా ఎస్పీ చర్యలు తీసుకుంటున్నారు.

మంత్రితో సమీక్షలు లేవు, చర్యలు సరేసరి!

ఖరీఫ్ ప్రారంభం నుంచే యూరియా కొరతపై జరుగుతున్న ఆందోళనలు ఏ రోజుకారోజు ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయి. ప్రచార, ప్రసార మాధ్యమాలలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. నెల రోజుల క్రితం వరకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అంత సీరియస్‌గా పట్టించుకున్న దాఖలాలు లేవు. రైతాంగం నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తడం, పత్రికల్లో పతాక శీర్షికల్లో రైతుల ఆందోళనల వార్తలు రావడంతో తప్పని పరిస్థితుల్లో రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.. ప్రభుత్వానికి రావాల్సిన చెడ్డ పేరు రానే వచ్చింది. రైతులు, పేదల అనుకూల ప్రభుత్వంగా ఉన్న పేరును కాంగ్రెస్ పార్టీ స్వయానా చెడగొట్టుకున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక్షించకపోవడం విశ్లేషకులను, రైతాంగాన్ని ఆశ్చర్యపరుస్తున్నది. వ్యవసాయ ఆధారిత రాష్ట్రం అని తెలిసి, తాను కూడా అదే కుటుంబం వచ్చానని చెప్పుకొనే రేవంత్ రెడ్డి.. యూరియా సమస్య విషయంలో ఎందుకంత నిర్లిప్తతో ఉంటున్నారో అర్థం కావడం లేదని రైతులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. కొరతను అధిగమించేందుకు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తే పరిస్థితి కొంతలో కొంత మెరుగు పడేదని వ్యవసాయ శాఖ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. కేంద్రం నుంచి తగినంతగా సరఫరా లేని సందర్భం కనుక, దేశంలో ఇతర రాష్ట్రాలలో ఎక్కడెక్కడ మిగులు ఉంది? దానిని ఎలా తెప్పించుకోవచ్చు? అనేదానిపై ఆలోచన చేస్తే బాగుండేదని అంటున్నారు. అక్కడ కూడా లభ్యం కానప్పుడు కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. కేంద్రంపై ఒత్తిడి పెంచారు, కాని వాళ్లు కూడా రాష్ట్రం అడిగిన మేరకు కోటా ఇచ్చే పరిస్థితుల్లో లేరని తెలుస్తున్నది. సీనియర్ అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఉన్నారు, ఆయనే చూసుకుంటారని రేవంత్ రెడ్డి వదిలేశారా? లేక వేరే అంశాలేమన్నా? ఉన్నాయా? అనే చర్చ నడుస్తున్నది. ఆయన సీనియర్ కావచ్చు కానీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సమీక్షించి, పరిస్థితులను చక్కదిద్దాల్సిన బాధ్యత ఉంది కదా? అని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. సుదీర్ఘమైన అనుభవం ఉన్న తుమ్మల కూడా యూరియా కొరత విషయంలో ఎందుకింతగా నిర్లక్ష్యం వహించారనేది ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను ముందే ఊహించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటారనే పేరు ఆయనకు ఉంది. వివాదరహితుడిగా, సౌమ్యుడిగా పేరొందిన ఆయన ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారనే వాదనలు బలంగా విన్పిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నిలకు పోవాలని అనుకున్నప్పటికీ, వెళ్లలేని పరిస్థితులను కల్పించారని కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు. ఈ సమయంలో నోటిఫికేషన్ ఇస్తే యావత్ రైతాంగం నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని, ఓటమిపాలు అవుతామని అంటున్నారు.

ఢిల్లీలో ధర్నా చేసేందుకు భయమెందుకు?

ఇటీవల బీసీ బిల్లు విషయంలో ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ధర్నా, ఇతర కార్యక్రమాలు సాగాయి. అదే రీతిలో యూరియా కొరతపై ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచేలా ఎందుకు ఆందోళనకు దిగడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి 8 మంది ఎంపీలు ఉన్నారు. ఎంఐఎం ఎంపీతో కలిపితే తొమ్మిది మంది అవుతారు. వీరందరూ కూర్చుని ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తే కేంద్రం దిగిరావడమో లేదా బదనాం కావడం జరుగుతుందంటున్నారు. దీనివల్ల తెలంగాణ ప్రభుత్వం తన తప్పు లేదని రైతాంగం ముందు నిరూపించుకునే అవకాశంతో పాటు బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందనేది ప్రజల్లోకి వెళ్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంటున్నారు. ఢిల్లీలో ధర్నాలు, ఆందోళనలు చేయకుండా కేంద్ర మంత్రులను కలిసి లేఖలు ఇవ్వడం మూలంగా ఫలితముండదంటున్నారు. పత్రికల్లో కేంద్రాన్ని విమర్శించడం, ఆరోపణలు గుప్పించడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమీ ఉండదంటున్నారు. కర్ణాటక, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తోపాటు మరికొన్ని రాష్ట్రాలలో యూరియా సమస్య ఖరీఫ్ ప్రారంభానికి ముందు నుంచీ ఉంది. అయితే రైతులు నిరసనలు, ఆందోళనలు, రాస్తారోకోలు కొన్ని రోజులుగా అంతగా లేవు. ఒక్క తెలంగాణలోనే యూరియా సమస్యపై ప్రతినిత్యం మీడియాలో వార్తలొస్తున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలే చర్చించుకోవడం విశేషం.

రామగుండం ఫర్టిలైజర్ కంపెనీ కార్పొరేట్ ఆఫీసు మార్చాలి

పెద్దపల్లి జిల్లాలో రామగుండం పర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కంపెనీ ఉండగా దాని రిజిస్టర్డ్ కార్యాలయం ఢిల్లీలోని లోధీ రోడ్డులో ఏర్పాటు చేశారు. కార్పొరేట్ కార్యాలయాన్ని ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఏర్పాటు చేశారు. కార్పొరేట్ కార్యాలయాన్ని రామగుండం లేదా హైదరాబాద్ కు తరలించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఇటీవలే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.

# 'పొత్తు'కు సవాళ్లు..!

న్యూఢిల్లీ,అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ ఇటీవల భారత్‌పై మొక్కజొన్న దిగుమతుల విషయంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత్, అమెరికా నుంచి ' బుట్టెడు మొక్కజొన్న కూడా కొనడం లేదు' అని ఆయన విమర్శించారు. ఈ వ్యాఖ్యలు న్యూదిల్లీలో జరగనున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలకు ముందు వ్యూహాత్మకంగా వచ్చినవిగా కనిపిస్తున్నాయి. అమెరికా మొక్కజొన్న ఎగుమతుల్లో ఎదుర్కొంటున్న సవాళ్లు, ముఖ్యంగా ట్రంప్ విధానాల వల్ల చైనాతో వాణిజ్య సంబంధాలు దెబ్బతినడం ఈ విమర్శలకు నేపథ్యంగా ఉంది.ప్రపంచంలో మొక్కజొన్న ఉత్పత్తిలో భారత్ ప్రముఖ స్థానంలో ఉంది, సంవత్సరానికి 42 మిలియన్ టన్నులతో ప్రపంచ ఉత్పత్తిలో 3% వాటా కలిగి ఉంది. అయినప్పటికీ, 2024-25లో భారత్ కేవలం 0.97 మిలియన్ టన్నుల మొక్కజొన్నను దిగుమతి చేసింది, ఇందులో మయన్మార్ నుంచి 0.53 మిలియన్ టన్నులు, ఉక్రెయిన్ నుంచి 0.39 మిలియన్ టన్నులు ఉన్నాయి. అమెరికా నుంచి దిగుమతులు కేవలం 1100 టన్నులకు పరిమితమయ్యాయి. భారత్ 0.5 మిలియన్ టన్నుల దిగుమతుల వరకు 15% సుంకం విధిస్తుంది, ఆ తర్వాత 50% టారిఫ్ అమలవుతుంది. ఈ అధిక సుంకాలు దిగుమతులను నిరుత్సాహపరుస్తాయి. భారత ప్రభుత్వం జన్యుమార్పిడి మొక్కజొన్న దిగుమతులను నిషేధించింది. ఇది అమెరికా ఎగుమతులకు పెద్ద అడ్డంకిగా నిలిచింది. ఎందుకంటే అమెరికా ఉత్పత్తిలో 94% జన్యుమార్పిడి రకాలే.

అమెరికా ఆందోళన..

అమెరికా ప్రపంచంలో మొక్కజొన్న ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉంది, 2024%-%25లో 427 మిలియన్ టన్నుల ఉత్పత్తితో ప్రపంచ మొత్తం ఉత్పత్తిలో 30%కి పైగా వాటా కలిగి ఉంది. దీనిలో 71.7 మిలియన్ టన్నులు ఎగుమతి అవుతాయి, ప్రధానంగా పౌల్ట్రీ, పశుగణం, ఇథనాల్ ఉత్పత్తి కోసం. అయోవా, ఇల్లినాయిస్, నెబ్రాస్కా వంటి రాష్ట్రాలు ఈ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, అమెరికా ఎగుమతులు 2022 తర్వాత తీవ్ర దెబ్బతిన్నాయి. చైనా, గతంలో 4 బిలియన్ డాలర్ల విలువైన మొక్కజొన్న దిగుమతి చేస్తూ అతిపెద్ద కొనుగోలుదారుగా ఉండేది, 2024లో కేవలం 331 మిలియన్ డాలర్లకు పరిమితమైంది. ట్రంప్ పరిపాలనలో చైనాపై విధించిన వాణిజ్య ఆంక్షలు, టారిఫ్ యుద్ధం ఈ తగ్గింపుకు కారణం. ఫలితంగా, అమెరికా తన అదనపు ఉత్పత్తిని విక్రయించేందుకు భారత్ వంటి కొత్త మార్కెట్లపై ఆధారపడుతోంది. లుట్నిక్ వ్యాఖ్యలు ఈ అసంతృప్తిని, వాణిజ్య ఒత్తిడిని ప్రతిబింబిస్తాయి.

భారత్‌లో డిమాండ్.. జన్యుమార్పిడితో సమస్య

అమెరికా వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం, భారత్‌లో మొక్కజొన్న డిమాండ్ వేగంగా పెరుగుతోంది. 2022-23లో 34.7 మిలియన్ టన్నుల వినియోగం 2040 నాటికి 98 మిలియన్ టన్నులు, 2050 నాటికి 200.2 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా. ఈ డిమాండ్‌ను అమెరికా తన ఎగుమతులకు అవకాశంగా చూస్తోంది. అయితే, భారత్ అమెరికా నుంచి దిగుమతులను నిరాకరిస్తోంది. అమెరికా మొక్కజొన్నలో 94% జన్యుమార్పిడి రకాలు. ఈ కారణంగా భారత్ వ్యతిరేకిస్తోంది. భారత్‌లో మొక్కజొన్న ఉత్పత్తి ఖర్చు కిలోకు రూ.22-23, అమెరికా మొక్కజొన్న కిలో రూ.15కే లభిస్తుంది. అయినప్పటికీ, కర్ణాటక, మధ్యప్రదేశ్, బీహార్‌లోని రైతుల ఆర్థిక భద్రత, రాజకీయ సమీకరణలు (ముఖ్యంగా బీహార్‌లో రాబోయే ఎన్నికలు) దిగుమతులకు అడ్డుగా నిలుస్తున్నాయి. నీతి ఆయోగ్ సూచన ప్రకారం, జన్యుమార్పిడి మొక్కజొన్నను

## గ్యాంగ్‌స్టర్ ఛోటారాజన్ బెయిల్ రద్దు

న్యూఢిల్లీ,గ్యాంగ్‌స్టర్ ఛోటారాజన్ కు 2001 జయశెట్టి హత్య కేసులో ముంబై హైకోర్టు ఇచ్చిన బెయిలును సుప్రీంకోర్టు బుధవారంనాడు రద్దు చేస్తూ కీలక తీర్పు చెప్పింది. హోటల్ వ్యాపారి జయశెట్టి హత్యకు సంబంధించిన కేసులో గత ఏడాది మేలో ప్రత్యేక కోర్టు ఛోటా రాజన్‌ను దోషిగా నిర్ధారించింది. జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పును ముంబై హైకోర్టులో ఛోటారాజన్ సవాలు చేశారు. 2024 అక్టోబర్ 23న ముంబై హైకోర్టు ఛోటారాజన్ విధించిన శిక్షను సస్పెండ్ చేస్తూ బెయిలు మంజూరు చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని సీబీఐ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన డివిజన్ బెంచ్ దీనిపై విచారణ జరిపింది.

### తిరిగి ప్రారంభమైన వైష్ణోదేవి యాత్ర

శ్రీనగర్, భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపోవడంతో నిలిపివేసిన వైష్ణో దేవి యాత్రను పునరుద్ధరించారు. 22 రోజులుగా నిలిచిపోయిన ఈ యాత్ర బుధవారం తిరిగి ప్రారంభమైంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో.. బుధవారం నుంచి ఈ యాత్రను ప్రారంభిస్తున్నట్లు– శ్రీ మాతా వైష్ణో దేవి బోర్డు మంగళవారం ట్వీట్ చేసింది. ఈ యాత్ర తిరిగి ప్రారంభం కావడంతో.. బుధవారం తెల్లవారుజామున బన్‌గంగా దర్శన్ గేట్ వద్దకు వందలాది మంది భక్తులు చేరుకున్నారు. ఈ యాత్రను తిరిగి ప్రారంభించడం తో.. అమ్మవారి భక్తుల్లో ఆనందం వెల్లువిరిసింది. వైష్ణో దేవి అమ్మవారిని దర్శించుకునేందుకు ఉన్న రెండు మార్గాలను బుధవారం ఉదయం 6.00 గంటలకు తెరిచారు. ఈ యాత్రలో పాల్గొనే భక్తులకు శ్రీ మాతా వైష్ణో దేవి బోర్డు కీలక సూచనలు చేసింది. భక్తులు ఏదైనా గుర్తింపు కార్డును తప్పని సరిగా తమ వద్ద ఉంచుకోవాలని సూచించింది. అలాగే యాత్రా మార్గంలో.. దేవాలయం వద్ద సిబ్బందికి సహకరించాలని కోరింది. ఈ యాత్రలో పాల్గొనే భక్తుల రక్షణ కోసం అన్ని చర్యలు చేపట్టినట్లు– వివరించింది. ఇక రానున్న రోజుల్లో మరింత మంది భక్తులు ఈ యాత్రలో పాల్గొంటారని పేర్కొంది. మరి ముఖ్యంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు శరన్నవరాత్రులు.. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో వస్తారని శ్రీ మాతా వైష్ణో దేవి బోర్డు అంచనా వేస్తోంది. జమ్మూ కశ్మీర్‌లో ఇటీ–వల మెరుపు వరదల వెల్లువెత్తాయి. అలాగే భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో 34 మంది భక్తులు మరణించారు. మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు– శ్రీ మాతా వైష్ణో దేవి బోర్డు ప్రకటించింది. 22 రోజుల అనంతరం ఈ యాత్రను తిరిగి ప్రారంభమైంది.

## మామూలుగా లేదే.. !

కడప:కడప అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ కుస్తీలు ఓ రేంజ్‌లో కొనసాగుతున్నాయి. ముఖ్యంగా కూటమి పార్టీలలో అంతర్గత కుమ్ములాటలు పెరుగుతున్నాయి. స్థానికంగా గత ఎన్నికల్లో విజయం దక్కించుకున్న రెడ్డప్ప గారి మాధవి పై టిడిపి సహా బిజెపి, జనసేన నాయకుల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఆమె తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని, తను తీసుకున్న నిర్ణయమే సరైనదిగా భావిస్తున్నారని గతంలోని టిడిపి ఎమ్మెల్యేలు చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. అధికారులను కూడా తిట్టడం అదేవిధంగా కౌన్సిల్ లోను తనకు సీటు ఇవ్వలేదని అలిగి యాగి చేయడం వంటివి చర్చకు దరి తీశాయి.ఆ తర్వాత కూడా ఆమె పనితీరులో ఏమాత్రం మార్పు రాలేదని అంటున్నారు. ఇక పార్టీ విషయాలు కూడా తమకు చెప్పకుండా చేస్తున్నారని, కనీసం జిల్లాలో ఉన్న కీలక నాయకులకు కూడా సమాచారం ఇవ్వడం లేదన్నది టిడిపి నాయకులు గత నుంచి చెబుతున్న మాట. ఇక ఇప్పుడు ఈ పరంపరలో బిజెపి, జనసేన నాయకులు కూడా చేరారు. వాస్తవానికి కడపలో జనసేన పెద్దగా లేదు. కానీ, బిజెపి కొంత హవా చాలా ఇస్తోంది. ఆదినారాయణ రెడ్డి వర్గం నుంచి కొంత మంది నాయకులు జిల్లాలో ప్రభావం చూపిస్తున్నారు.అయితే ఎమ్మెల్యే మాధవి వ్యవహారంపై వారు నిప్పులు చెరుగుతుండడం విశేషం. కనీసం తమకు సమాచారం ఇవ్వడం లేదని, తాము కూటమిలో ఉన్నామన్న విషయాన్ని కూడా ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని వారు చెబుతున్నారు. తాము ఏ పని మీద వెళ్లినా.. కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదని, ఫోన్లు కూడా ఎత్తడం లేదని తాజాగా బిజెపి నాయకులు విమర్శలు గుర్తించారు. ఇక జనసేన నాయకులు ఉన్న చోట కూడా మాధవి పనులు చేయించలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.వాస్తవానికి రాజకీయంగా కూటమి నాయకుల మధ్య సఖ్యత ఉండాలని పై స్థాయి నుంచి ఆదేశాలు వస్తున్న విషయం తెలిసిందే. అందరూ కలిసికట్టుగా ఉంటేనే వచ్చే ఎన్నికల్లో విజయం దక్కించుకుంటారని కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సహా బీజేపీ అగ్రనాయకులు చెబుతున్నారు. కానీ, ఈ విషయంలో ఇతర జిల్లాల కంటే కూడా కడపలో ఈ గ్యాప్ ఎక్కువగా కనిపిస్తోంది. మరి ఎమ్మెల్యే వ్యవహార శైలిపై వస్తున్న ఈ విమర్శలను ఆమె సీరియస్గా తీసుకుంటారా లేక ఇవన్నీ తనపై జరుగుతున్న కుట్రని కొట్టి పారేస్తారానేది చూడాలి. ఏది ఏమైనా కడప నియోజకవర్గంలో మాధవి వ్యవహార శైలిపై మాత్రం సొంత పార్టీ నుంచి కూటమి పార్టీల వరకు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది వాస్తవం.

### యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

హైదరాబాద్, యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ముందుచూపు లేదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో యూరియా ఉత్పత్తి తక్కువగా ఉందని, దానివల్ల యూరియా కోసం చైనా, జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. దేశంలో కేవలం 30 శాతం మాత్రమే యూరియా ఉత్పత్తి అవుతుందని, మిగిలిన 70 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది రామగుండం, నాగార్జున వంటి ఎరువుల కర్మాగారాలు పనిచేయకపోవడంతో ఉత్పత్తి మరింత తగ్గిందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రష్యా నుంచి రావలసిన యూరియా రాలేదని, యూరప్ నుండి రావాల్సిన యూరియా ఎర్ర సముద్రం ద్వారా రావాలి కానీ, యుద్ధం కారణంగా ఎర్ర సముద్రం వద్ద నౌకలను నిలిపివేశారని కేంద్ర అధికారులు తమకు చెప్పారని ఆయన వివరించారు. దీనివల్ల నౌకలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, అందువల్ల రెండు మూడు నెలల పాటు– యూరియా రాక ఆలస్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ ఏడాది –టె–ండర్లు కూడా చాలా ఆలస్యమయ్యాయని, చైనా నుంచి ఒక్క బస్తా యూరియా కూడా రాలేదని అన్నారు.తెలంగాణకు 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న యూరియా మొత్తాన్ని ఈ నెలలోనే ఇవ్వాలని కేంద్ర మంత్రులను కలిసి కోరామని ఆయన చెప్పారు. ఇందుకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, రాబోయే రబీ కాలానికి అవసరమైన యూరియాను కూడా ముందుగానే ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణలోని యూరియా కంపెనీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తద్వారా

# హైకోర్టును ఆశ్రయించిన టీజీపీఎస్సీ

హైదరాబాద్,గ్రూప్–1 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నిర్వహించిన మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఇటీవల తెలంగాణ హైకోర్టు తేల్చింది. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడిలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, అవకతవకలు జరిగాయని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ 2024 ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. గతేడాది జూన్ 9న ప్రిలిమ్స్, అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించింది. ఈ ఏడాది మార్చి 30న ఫలితాలను వెల్లడించింది. ఏప్రిల్ 16 నుంచి 21 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలిచింది. కొందరు అభ్యర్థులు మెయిన్స్ పరీక్ష నిర్వహణ, మూల్యాంకనం విధానాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు.గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేయాలని, చేయవద్దని కోరుతూ దాఖలైన 12 పిటిషన్లపై న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదప్రతివాదనలు, పత్రాల పరిశీలన, విశ్లేషణ అనంతరం మంగళవారం 222 పేజీల సంచలన తీర్పును వెలువరించింది. విధానపరమైన అంశాలు, మూల్యాంకన పద్ధతి ఆధారంగా విభజించి తీర్పునిచ్చింది. గ్రూప్–1 మెయి న్స్ పరీక్షను కమిషన్ పారదర్శకంగా నిర్వహించలేదని హైకోర్టు తేల్చిచెప్పింది. సమగ్రత కొరవడిందని తప్పుపట్టింది. పక్షపాతంతో వ్యవహరించిందని ఉద్యోగ నియామక నియమాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించిందని తేల్చింది. ఉద్యోగం సాధించాలనే నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లిందని, రోజుకు పదిపన్నెండు గంటలపాటు చదివిన విద్యార్థులకు కమిషన్ నిర్లక్ష్యం, అసమర్థత ఫలితంగా నిరాశ మిగిలిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతిభావంతులైన తెలంగాణ నిరుద్యోగ యువత కోచింగ్ కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేసింది.కొంతమంది అభ్యర్థులు గ్రూప్–1 పోస్టులు సాధించేందుకు ఉన్న ఉద్యోగాలకు రాజీనామా చేసి పరీక్షలకు సిద్ధమయ్యారని, వారికి ఉద్యోగాలు పొందలేని పరిస్థితిని కల్పించిందని టీజీపీఎస్సీపై నిప్పులు చెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, కమిషన్ మూల్యాంకనంలోనే కాకుండా విధానపరమైన అంశాల్లోనూ వైఫల్యం చెందాయని మండిపడింది. రెండుసార్లు గ్రూప్ –1 పరీక్ష రద్దయినా, దాని నుంచి గుణపాఠాలు నేర్చుకోలేదని తీవ్రంగా తప్పుపట్టింది. ఈ కారణాల వల్ల ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసిన తుది మారుల జాబితాను, అదే నెల 30న ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. సంజయ్ సింగ్ వర్సెస్ యూపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు మేరకు 'మాడరేషన్' పద్ధతిని వర్తింపజేయడం ద్వారా గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల సమాధాన పత్రాలను మాన్యువల్‌గా తిరిగి మూల్యాంకనం చేయాలని టీజీపీఎస్సీని ధర్మాసనం ఆదేశించింది. ఆ తర్వాతే ఫలితాలను ప్రకటించాలని, అనంతరం 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. పునఃమూల్యాంకనం చేయలేని పక్షంలో గ్రూప్ –1 మెయిన్స్ పరీక్షను తిరిగి నిర్వహించాలని కీలక ఆదేశాలను వెలువరించింది. గత ఏడాది ఫిబ్రవరి 19న వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్ (నెం.02/ 2024) మేరకు పరీక్షలు జరపాలని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ మొత్తం తీర్పు వెలువడినప్పటి నుంచి ఎనిమిది నెలల్లోగా పూర్తి చేయాలని ఆదేశించింది.

మూల్యాంకనం అపహాస్యం

మూల్యాంకనం సరైన విధానంలో జరగలేదని, మాడరేషన్ విధానాన్ని అమలు చేయలేదని హైకోర్టు తప్పుపట్టింది. మూల్యాంకనం చేసిన వాళ్లు ఇంగ్లిష్, తెలుగు మాధ్యమాల్లో నిపుణులేనని, మూల్యాంకన విధానం ఒకేరీతిలో జరిగలేదని పేర్కొన్నది. కమిషన్ రెండు, మూడు రకాల మూల్యాంకనం చేయించిందని తేల్చింది. మాడరేషన్‌ను అనుసరించలేదని, ఇది అసమానతకు దారి తీస్తుందని, రాజ్యాంగ హకులను ఉల్లంఘించడమే అవుతుందని స్పష్టంచేసింది. ఏకపక్ష మూల్యాంకనం చెల్లదన్నది. 'కమిషన్ తొలి జాబితాలో సోషియాలజీ, ఎన్విరా న్మెంటల్ సైన్స్‌కు ప్రత్యేక ప్రొఫెసర్, తెలంగాణ ఉద్యమం అవగాహన ఉన్నవారు, ఆరువిభాగాల జనరల్ వ్యాసాలకు విభాగాలవారీగా ప్యానెల్ లేదు. చాలామంది డిగ్రీ కాలేజీల లెక్చరర్లు, సబ్జెక్టుపై తాజా అవగాహనలేని వాళ్లున్నారు. రిటైర్డ్ అయినవాళ్లున్నారు. ఇది సువాంకర్ కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకం. మూల్యాంకనానికి అదే సబ్జెక్టు నిపుణుడే ఉండాలి. మూల్యాంకన ప్రక్రియను టీజీపీఎస్సీ అపహాస్యం చేసింది' అని హైకోర్టు మండిపడింది.




నిబంధనలకు నీళ్లొదిలారు

మూల్యాంకన విషయంలో నోటిఫికేషన్ నిబంధనలకు కమిషన్ నీళ్లు వదిలిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూల్యాంకనం తొలి రెండుసార్లు బార్ కోడ్, బబ్లింగ్ ఆధారంగా చేసినట్టు వెబ్‌సైట్‌లో పొందుపర్చిందని గుర్తుచేసింది. ఈ విషయాన్ని నోటిఫికేషన్‌లో చెప్పలేదన్నది. ఏపీలో కూడా ఇదేవిధానాన్ని అనుసరించిందని టీజీపీఎస్సీ చెప్పుకున్నదని, కానీ ఏపీకి భిన్నంగా మూడో మూల్యాంకనం చేయించిందని పేర్కొన్నది. దీంతో మారులు తారుమారు చేసేందుకు వీలుంటుందని అనుమానం వ్యక్తంచేసింది. పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మూడో మూల్యాంకనం విధానాన్నే పేరొనలేదని తెలిపింది. మూల్యాంకనానికి ఒక విధానాన్ని అవలంబించలేదని తప్పుబట్టింది.'ఇంగ్లిష్‌లో కనీస అర్హత ఓసీలకు 40, బీసీలకు 35, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 30 శాతం చొప్పున ఉండాలి. ఇవి ర్యాకింగ్‌కి తీసుకోరు. ఈ రూల్‌ను కమిషన్ అమలుచేస్తే 30 శాతం కంటే తకువ మారులు వచ్చినవారు ఇతర పేపర్ల ఎవాల్యుయేషన్‌కు అనర్హులు. కమిషన్ సమాచారం ప్రకారం ఇంగ్లిష్‌లో అర్హత సాధించనివారి పత్రాలను మూల్యాంకనం చేసి మారులను వెల్లడించింది. అంటే నోటిఫికేషన్ నిబంధనలకు కమిషన్ నీళ్లు వదిలిందన్న మాట' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూల్యాంకనం ఎంత నిజాయితీగా జరిగిందో, పారదర్శకంగా జరిగిందో ఇదే నిరూపిస్తున్నదని ఎద్దేవాచేసింది. ఫెయిల్ అయ్యాక ఎంపికప్రక్రియను సవాల్ చేయడం చెల్లదని, పిటిషన్లు విచారణార్హం కాదన్న కమిషన్ వాదనను తిరసరించింది. అక్రమాలు, అవకతవకలు జరిగినపుడు న్యాయసమీక్ష చేయవచ్చునని పేరొన్నది.

వారిపై చర్యలు ఎందుకు లేవు?

'నిబంధనల ప్రకారం మూల్యాంకనానికి రెగ్యులర్ సిబ్బందినే వినియోగించాల్సి ఉండగా, రిటైర్డ్ వాళ్లను కమిషన్ వినియోగించింది. ఒకరు ఆర్సీరెడ్డి సెంటరులో పనిచేసినట్లు ఆధారాలున్నా చర్యలు తీసుకోలేదు' అని హైకోర్టు నిలదీసింది. 'కమిషన్ ప్రకటన ప్రకారం రెండుసార్లు మూల్యాంకనం చేయాలి. తెలుగు, ఇంగ్లిష్ జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం ద్వారా అభ్యర్థులకు నష్టమన్న వాదనను కమిషన్ కాదంటున్నది. ఇద్దరి మూల్యాంకనంలో 15 శాతం మారులు తేడా ఉం టే మూడోసారి మూల్యాంకనం చేసినట్టు చెప్పింది. దీని కీ లేదని కమిషన్ చెప్పడం విడ్డూరంగా ఉన్నది' అని ధర్మాసనం అభిప్రాయపడింది.

మాట మీద నిలబడలేదు

తెలంగాణ ఉద్యమం గురించి ఒకరు ఒక పేజీలో, మరొకరు 10 పేజీల్లో రాసినట్లయితే ఎలా మా రులు వేస్తారన్న కోర్టు ప్రశ్నకు కమిషన్ జవాబు చెప్పలేదని ఆగ్రహం వక్తం చేసింది. కమిషన్ మాట మీద నిలబడలేదని, ఎప్పటికప్పుడు మాట మార్చిందని మండిపడింది. మాడరేషన్ విధానాన్ని అనుసరించామని చెప్పి, తర్వాత కాదని చెప్పడమే నిదర్శనంగా అభివర్ణించింది. కమిషన్ ఎంచుకున్న మూల్యాంకన ప్రక్రియ దాని ప్రతిష్టను నీరుగార్చిందని ఆవేదన వ్యక్తం చేసింది. 'ఎంతోమంది కార్పొరేట్ ఉద్యోగాలకు రాజీనామా చేసి గ్రూప్–1 పోస్టులకు పోటీపడితే, వాళ్లకు వచ్చిన మారులు విస్మయానికి గురిచేశాయి. నాలుగు సబ్జెక్టుల్లో కేవలం సింగిల్‌డిజిట్ మారులే వచ్చాయి. తెలంగాణ ఉద్యమం గురించి రాస్తే 7 మారులే వచ్చాయి. కొన్ని సెంటర్లలో ఒకరు కూడా అర్హత సాధించలేదు. కమిషన్ సీల్డ్‌కవర్‌లో ఇచ్చిన వివరాలు పరిశీలిస్తే మూల్యాంకనం కోసం ఒక విధానమే అనుసరించలేదని తేలింది. ప్రశ్నలు ఇంగ్లిష్, తెలుగులోనే ఉన్నాయి.ఉర్దూలో లేవు. కొన్ని సమాధానాలకు వివరణ లేదు. రెండు కేంద్రాల్లో పరీక్షలు రాసిన పలువురికి ఒకేరకమైన మారులు

# రెండేళ్ల హింసపై ఇప్పుడా కన్నీళ్లు?



మణిపూర్,మణిపూర్‌లో రెండేళ్ల క్రితం 2023 మే 23న మెయితీలు, కుకీ జో తెగల మధ్య రగిలిన హింసాకాండలో 250 మంది ప్రాణాలు కోల్పోయారు. 60,000 మంది కట్టుబట్టలతో ఇళ్లు విడిచిపెట్టి పోయారు. బలవంతంగా తాత్కాలిక శిబిరాలకు తరలి తలదాచుకోవలసి వచ్చింది. ఇంత దారుణంగా రావణ కాష్ఠంలా ఇప్పటికీ రగులుతున్న మణిపూర్‌లో తొలిసారి ప్రధాని మోడీ శనివారం (13.9.2025) నాడు పర్యటించారు. అక్కడ ఉన్న ఐదు గంటల సమయంలో కుకీ జో తెగ నాడీ కేంద్రమైన రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌కు 65 కిమీ దూరంలో ఉన్న జిల్లా పట్టణం చురాచాంద్‌పూర్‌ను సందర్శించారు. హింసాకాండ గురించి ప్రత్యక్షంగా ఎలాంటి ప్రస్తావన తీసుకు రాకుండా శాంతి పునరుద్ధరణకు చర్చలు సరైన దిశలో సాగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీకు అండగా ఉన్నాయని, మరేం భయపడవద్దని ధైర్యం చెప్పారు. బహుశా తన ఆశీస్సులతో కేంద్ర హోం మంత్రిత్వశాఖ నేతృత్వంలో శాంతి ప్రయత్నాలు జరుగుతున్నాయన్న సందేశం అందజేయాలన్నదే తన సంకల్పం. ఇంఫాల్ లోని చారిత్రక కంగ్లా ఫోర్ట్ వద్ద ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఆమోదయోగ్యమైన పరిష్కారానికి, జాతుల మధ్య సంఘర్షణ నివారణకు చర్చలొక్కటే సరైన మార్గమని హితబోధ చేశారు. ఈ సందర్భంగా రూ. 7300 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, మరో రూ. 1200 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేసి ఈ విధంగా ఒకే రోజు ఇన్ని జరగడం నభూన్నతో నభవిష్యతి అనిపించేరు.ఈ ఆర్భాటాలతో ప్రజలు కోరుకునే శాంతి లభిస్తుందా? అయితే అక్కడ పరిస్థితులు అంత సులభంగా లేవు. 2023లో ఇంఫాల్ వ్యాలీలో హింస చెలరేగిన దగ్గరనుంచి ఇంతవరకు 10 మంది కుకీ జో ఎంఎల్‌ఎలు అక్కడ అడుగుపెట్టలేదు. వారంతా ప్రధానిని కలిసి కేంద్రపాలిత ప్రాంతం రీతిలో ప్రత్యేక పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని తమ డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తూ మెమోరాండం సమర్పించారు. ఆ మెమోరాండంపై పది మంది ఎంఎల్‌ఎలు సంతకాలు చేశారు. వీరిలో బిజెపికి చెందినవారు కూడా ఉన్నారు. కుకీ జో సామాజిక వర్గానికి మాత్రమే ప్రత్యేక అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్లనే రెండు జాతుల ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్ సంక్షోభానికి పరిష్కారం లభిస్తుందని వాళ్లు మెమోరాండంలో పేర్కొనడం గమనార్హం. ఇది సంక్షోభం పరిష్కరించే దిశలో చర్చలు సాగించే కుకీ జో వర్గం సుముఖంగా లేనట్టు స్పష్టమవుతోంది. అయితే చురాచంద్‌పూర్‌లో ప్రధాని మోడీ అక్కడి ప్రజలను ఉద్దేశించి మాట్లాడినప్పుడు స్థానిక ప్రభుత్వ పాలనా వ్యవస్థలను మరింత పటిష్టం చేయవలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దీని అర్థం రాజ్యాంగం ఆర్టికల్ 371సి ప్రకారం స్వయం ప్రతిపత్తి మండళ్లుగా స్థానిక పాలనా వ్యవస్థలు పనిచేయాలన్నదే తప్ప అస్సాం రీతిలో ఆరో షెడ్యూల్ కింద పనిచేయడం కాదని తెలుస్తోంది. కానీ ఈ స్వయం ప్రతిపత్తి మండళ్లు ఆరో షెడ్యూల్ కింద ఉన్న స్వయం ప్రతిపత్తి మండళ్లులా స్వేచ్ఛగా, పారదర్శకంగా కాకుండా దాదాపు రాష్ట్రప్రభుత్వ నియంత్రణలోనే పనిచేయవలసి వస్తుంది. ఇక్కడ ఒక సమస్య ఎదురవుతోంది. మెయితీలు మణిపూర్‌ను ముక్కలు చేయడానికి అనుమతించే మానసిక స్థితిలో లేరు. రాష్ట్రాన్ని విభజించడానికి చేసే ఏ ప్రయత్నాన్ని అయినా గట్టిగా ఎదిరిస్తారు.ఈ నేపథ్యంలో పరిష్కారం ఏమిటి? గతం మాదిరిగా మెయితీలు, కుకీలు కలసిమెలిసి జీవిస్తారా? రాష్ట్రంలో అంతర్గతంగా నిర్వాసితులైన ప్రజలు ఎక్కడైతే తమ ఇళ్లను కోల్పోయారో అక్కడకు తిరిగి వచ్చేలా వారి కోరిక నెరవేరినప్పుడే ఈ సమస్యకు జవాబు దొరుకుతుంది. అంటే ఇంఫాల్ వ్యాలీలో ధ్వంసమైన తమ ఇళ్లకు కుకీలు తిరిగి రాగలిగినప్పుడు, అలాగే చురాచాంద్‌పూర్‌లో కానీ, మరెక్కడైనా కానీ భస్మమైన తమ ఇళ్లకు మెయితీలు తిరిగి వచ్చినప్పుడు ఈ సంక్షోభానికి పరిష్కారం లభిస్తుంది. కానీ ఇది చాలా క్లిష్టతరమైన సాహసం. ప్రభుత్వం తన ప్రయత్నాల్లో భాగంగా నిర్వాసితుల కోసం కొన్ని ఇళ్లను నిర్మించింది. కానీ చాలా మంది ఆ ఇళ్లల్లోకి తరలి రావడానికి ఇష్టపడటం లేదు. పునరావాస శిబిరాల్లో నిర్వాసితుల జీవన పరిస్థితులు చాలా ఘోరంగా ఉంటున్నాయి. ప్రభుత్వం అందించిన సాయంతో ఒక్కో వ్యక్తి కేవలం రూ. 80 తో తమ జీవనాన్ని సరిపెట్టుకోవలసి వస్తోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రజాదరణ పొందే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఇంఫాల్‌లో నిరంతరం చర్చ సాగుతోంది. ఎందుకంటే ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్రపతి పాలన విధించినప్పటికీ, రాష్ట్ర అసెంబ్లీ మాత్రం రద్దు కాకుండా నిద్రావస్థలోనే ఉంటోంది.

## వాసవి గ్రూపులో ఐటి సోదాలు

హైదరాబాద్, వాసవి రియల్ ఎస్టేట్ సంస్థ పై ఐటి సోదాలు నిర్వహించింది. క్యాప్స్ గోల్డ్ కు వాసవి సంస్థ అనుబంధంగా ఉన్నట్లు గుర్తించారు. వాసవి సంస్థలో డైరెక్టర్ గా ఉన్న అభిషేక్, సౌమ్య కంపెనీలపై సోదాలు నిర్వహించింది ఐటీశాఖ. క్యాప్స్ గోల్డ్ లో కూడా అభిషేక్, సౌమ్య డైరెక్టర్ గా ఉన్నారు.. వాసవికి సంబంధించిన 40 కంపెనీలకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. వాసవి రియల్ ఎస్టేట్ గ్రూప్స్ పైన ఏకకాలంలో సోదాలు నిర్వహించింది ఐటీ–శాఖ.. చందా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులపై ఐటీ సోదాలు నిర్వహించింది.. చందా కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్న పలు కంపెనీలపై సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ తో పాటు– వరంగల్లోనూ ఐటీ దాడులు చోటుచేసుకున్నాయి. వాసవి గ్రూప్ తోపాటు–, కలాసా జ్యువెలరీ, క్యాప్స్ గోల్డ్ సంస్థలకు చందా కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్నారు.. చందా శ్రీనివాసరావుతో పాటు–, చందా అభిషేక్, చందా సుధీర్ నివాసాల్లో ఐటీ–సోదాలు నిర్వహించారు.. క్యాప్స్ గోల్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ ఇంట్లోఐటీ– సోదాలు చేశారు. బోయిన్‌పల్లిలోని లగ్జరీ గ్రీన్ విల్లాలో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. లగ్జరీ గ్రీన్ విల్లాలోని మూడు విల్లాలలో ఐటి సోదాలు కొనసాగుతున్నాయి.. డైరెక్టర్ శ్రీనివాస్ ఇంట్లో సుమారు పది ఐటీ– టీ–మ్ లు సోదాలు నిర్వహిస్తున్నాయి. హైదరాబాదులోని క్యాప్స్ గోల్డ్ కంపెనీ పై ఐటి సోదాలు జరిగాయి. 15 చోట్ల సోదాలు నిర్వహించింది ఐటీ– శాఖ. హైదరాబాద్, వరంగల్, విజయవాడలో ఐటీ– సోదాలు కొనసాగుతున్నాయి. మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ నుంచి క్యాప్స్ గోల్డ్ కంపెనీ పెద్ద ఎత్తున గోల్డ్ కొనుగోలు చేస్తున్నట్లు– గుర్తించారు. బంగారం కొనుగోలు చేసి రి–టైల్ గోల్డ్ షాప్స్ కు అమ్ముతున్నట్లు– తేలింది. క్యాప్స్ గోల్డ్ కంపెనీకి హోల్‌సేల్ గా ఉన్న సంస్థలపై ఐటి సోదాలు నిర్వహించింది. బంజారా హిల్స్ లోని క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయంలో ఐటీ– సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఐటీ– చెల్లింపుల్లో అవకతవకులు పాల్పడ్డట్టు– గుర్తించారు అధికారులు.

## నగరంలో మరోమారు భారీ వర్షం

హైదరాబాద్,హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, కృష్ణానగర్, మియాపూర్, చందనాగర్, మాదాపూర్, రాయదుర్గం, కేపీహెచ్‌బీ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. యూసుఫ్‌గూడా కృష్ణానగర్ బి బ్లాక్‌లో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మాదాపూర్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్ అయింది. అమీర్‌పేట, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా కదిలాయి.ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వరద నీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు– పడ్డారు. మరోవైపు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనాలు బారులుతీరాయి. బంగాళాఖాతంలో ఉ పరితల ఆవర్తనం ఏర్పడడంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో మరో మూడు, నాలుగు రోజులపాటు– వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ , జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే మిగిలిన జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## సీరియస్ మ్యాటరేనా ?

అనంతపురం:రాయలసీమలో ఫ్యాక్షనిజం అన్నది చాలా కాలంగా ఉంటూ వస్తోంది. అక్కడ ఫ్యాక్షనిజం రాజకీయం కలగలిసిపోయి చాలా కాలం రాజ్యమేలాయి. అయితే చంద్రబాబు సీఎం అయ్యాక పరిస్థితిలో మార్పు బాగా వచ్చింది. అయితే ఇప్పటికీ కీలక నియోజకవర్గాల్లో మాత్రం కక్షలు కార్పణ్యాలు అలా కొనసాగుతూనే ఉన్నాయి. ఇక అనంతపురంలో చూస్తే కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లు సున్నితమైనవిగా చెబుతూ ఉంటారు. అందులో తాడిపత్రి ఒకటి. అక్కడ జేసీ ఫ్యామిలీ వర్సెస్ వైసీపీ నేత పెద్దారెడ్డి కథ అందరికీ తెలిసిందే.

పరిటాల పట్టున్న చోటు :

ఇక ఇదే అనంతపురం జిల్లాలో ధర్మవరం రాప్తాడు కీలక నియోజకవర్గాలుగా ఉన్నాయి. ఇవి దివంగత నేత మాజీ మంత్రి పరిటాల రవీంద్రకు ఎంతో పలుకుబడి ఉన్న ప్రాంతాలు. రవీంద్ర ప్రజా ఉద్యమాలలో ఉంటూ ఎదిగారు. ఒక దశలో నక్సలైట్ ఉద్యమంలో కూడా పనిచేసి ప్రజా నాయకుడిగా వెలిగారు. ఆ తరువాత దివంగత ఎన్టీఆర్ పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చి టీడీపీలో చేరారు. ఆయనకు ఎన్టీఆర్ టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా మంత్రిగా చేశారు. అలా కార్మిక మంత్రిగా పరిటాల కొంత కాలం పనిచేశారు. అయితే రాజకీయ ప్రత్యర్థులతో ఆయనకు నిరంతర పోరాటం సాగేది. అలా 2005లో జనవరి 25న ఆయన హత్యకు గురి అయ్యారు.

యువ నేతగా ఉంటూ :

పరిటాల రవీంద్ర మరణంతో ఆయన సతీమణి సునీత రాజకీయాల్లోకి వచ్చారు. ఆమె 2014లో రాప్తాడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రిగా అయిదేళ్ళ పాటు పనిచేశారు. తల్లికి అండగా ఉంటూ యువ నేతగా పరిటాల వారసుడు శ్రీరాం ఆనాడే ప్రజా జీవితంలోకి వచ్చారు. అప్పట్లో ఆయనకు ప్రభుత్వం 2 ప్లస్ 2 గన్ మెన్ లతో సెక్యూరిటీ ఇచ్చింది. ఎందుకంటే సున్నితమైన ప్రాంతాలు కావడంతో ఆయన భద్రతను సీరియస్ గానే తీసుకుంది. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో గన్ మెన్లను శ్రీరాం కి తొలగించింది.

ధర్మవరం పై ఫోకస్ :

ఇక 2019లో వైసీపీ గెలిచి టీడీపీ ఓటమి పాలు కావడంతో ధర్మవరం టీడీపీ మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి బీజేపీలోకి వెళ్ళిపోయారు. దాంతో ధర్మవరం బాధ్యతలు శ్రీరాం కి టీడీపీ అప్పగించింది. అలా అయిదేళ్ళ పాటు ఆయన పోరాటాలు చేశారు. 2024లో ఎమ్మెల్యేగా టికెట్ ఖాయం అనుకున్న వేళ పొత్తులలో భాగంగా బీజేపీకి ఆ సీటు వెళ్ళింది. సత్య కుమార్ యాదవ్ గెలిచి మంత్రి కూడా అయ్యారు. అయితే ధర్మవరం ఇంచార్జిగా శ్రీరాం ఈ రోజుకీ కొనసాగుతున్నారు. అక్కడ చూస్తే రాజకీయం ఒక రేంజిలో ఉంటోంది. దాంతో వైసీపీ వర్సెస్ టీడీపీ మారి సెగలూ పొగలూ కూడా పోతోంది.

భద్రత ఇచ్చిన ప్రభుత్వం :

ఈ నేపథ్యంలో శ్రీరాం కి భద్రతని పునరుద్ధరించాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. శ్రీరాం కి గతంలో ఉండేది, మధ్యలో పోయింది. ఇపుడు ఆయన మళ్ళీ సాధించుకున్నారు. రాయలసీమలో రాజకీయం కత్తి మీద సాము లాంటిది. అందునా పరిటాల కుటుంబంలో అంతా పోరాటంలోనే అసువులు బాసారు. దాంతో సెక్యూరిటీ అవసరంగా మారింది. ఈ క్రమంలో కోర్టు ఆదేశాలతో కూటమి ప్రభుత్వం ఆయనకు భారీ భద్రతను కల్పించింది.

# రాజయ్యను ఎందుకు పక్కనపెట్టారు? కడియానికి టికెట్ ఎందుకు ఇచ్చారూ!




హైదరాబాద్,స్టేషన్ ఘన్ పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ తాటికొండ రాజయ్యను తప్పించి ఎమ్మెల్సీగా ఉన్న కడియం శ్రీహరికి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఎందుకు ఇచ్చారో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. రాజయ్యకు టికెట్ నిరాకరిస్తే కనీసం నోరు కూడా తెరువని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ పైన అక్కసు వెళ్ళగక్కడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ నాయకులకు కడియం శ్రీహరిని విమర్శించే హక్కులేదని మండిపడ్డారు. కడియం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజవర్గ అభివృద్ధికి పనిచేస్తున్నారని, అభివృద్ధి చేసేదెవరో,అడ్డంకులు సృష్టించేదెవరో గమనించాలని కోరారు. హనుమకొండలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎంపీ కడియం కావ్య వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు మాట్లాడారు.సీఎం రేవంత్ హయంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన పెద్దమనిషి ప్రజలకు కన్పించడంలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. అప్పుడు అన్ని పార్టీల నుంచి తమ పార్టీలో ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతి పై ఇప్పటికీ బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయిన తరువాత బీఆర్ఎస్ నేతలు సత్య హరిచంద్రుల్లా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం లేదంటున్న కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావు దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవండంటూ సవాల్ చేశారు. బీజేపీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. దిగజారకండి. మూతి మీద మీసం లేని మీరు ముఖ్యమంత్రి మొగతనం గురించి మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు.

# జగన్ ను మించి చంద్రబాబు మారిపోయాడు!

అమరావతి,సాధారణంగా ముందు పాలించిన పార్టీల వైఫల్యాలను అధిగమించి.. తరువాత అధికారంలోకి వచ్చిన పార్టీలు జాగ్రత్తలు తీసుకుంటాయి. రాజకీయంలో ప్రతీది అనుభవమే కూడా. ఎంత సీనియర్ అయినా పరిస్థితులకు తగ్గట్టు వెళ్లాలి. ఇప్పుడు చంద్రబాబు చేస్తోంది అదే. వైసిపి హయాంలో పాలనా వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. అంతకుముందు చంద్రబాబు అమరావతి నిర్మాణం పేరుతో ఒకే ప్రాంతంలో అభివృద్ధి చేశారని వైసీపీ చెప్పుకొచ్చింది. ఉమ్మడి ఏపీలో అలానే చేసి హైదరాబాదును చంద్రబాబు అభివృద్ధి చేశారని.. అందుకే తెలంగాణ రాష్ట్ర డిమాండ్ వచ్చిందని అప్పట్లో వైసీపీ అనుకూల మీడియా ప్రచారం చేసింది. అందుకే తాము మూడు ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టి.. మూడు ప్రాంతాల్లో రాజధానులు ఏర్పాటు చేస్తామని చెప్పింది. అయితే ఇప్పుడు చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాదిరిగా బయటకు చెప్పడం లేదు కానీ.. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టారు.

రెండు ప్రాంతాలపై ఫోకస్..

ప్రధానంగా రాయలసీమతోపాటు ఉత్తరాంధ్ర పై సీఎం చంద్రబాబు ఫోకస్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పవర్ ఫుల్ గా ఉన్నారు. వీరి పర్యటనలు చూస్తే మాత్రం ఇట్టే అర్థమవుతోంది. ప్రధానంగా చంద్రబాబుతో పాటు లోకేష్ నిత్యం రాయలసీమ, విశాఖ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులతోపాటు ఇతర పరిశ్రమల ఏర్పాటు విషయంలో చంద్రబాబు చొరవ చూపుతున్నారు. ఆపై ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రారంభం.. ప్రతి నెల పింఛన్ల పంపిణీలో భాగంగా ఏదో ఒక జిల్లాను పర్యటిస్తూనే ఉన్నారు. ఆ సమయంలో సైతం రాయలసీమ జిల్లాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. లోకేష్ సైతం పర్యటనలు చేస్తున్నారు. తరచూ కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు వెళ్తున్నారు.

తరచూ విశాఖ సందర్శన..

ఉత్తరాంధ్రతో పాటు విశాఖ విషయంలో చంద్రబాబు గురించి చెప్పనవసరం లేదు. అధికారంలోకి వచ్చింది మొదలు విశాఖ పర్యటనలు చేశారు చాలాసార్లు చంద్రబాబు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక సమావేశాలు, పారిశ్రామిక సదస్సులు, పార్టీ కార్యక్రమాలను సైతం విశాఖ వేదికగా నిర్వహిస్తున్నారు.



ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి నెలలో ఒకసారి విశాఖ వెళ్లి వస్తున్నారు. మొన్న ఆ మధ్యన మంత్రి లోకేష్ కీలక ప్రకటన చేశారు. విశాఖ ఎప్పుడు తమ గుండెల్లో ఉంటుందని చెప్పారు. అందుకు తగ్గట్టుగానే విశాఖకు ఐటి దిగ్గజ సంస్థలను, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను, భారీ పరిశ్రమలను ఏర్పాటు చేసి విశాఖ పై అభిమానాన్ని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభంజనంలో సైతం విశాఖ టిడిపికి అండగా నిలబడింది. అటు రాజకీయంగా పట్టు, 2014 మాదిరిగా విశాఖను పట్టించుకోవడం లేదన్న విమర్శను తిప్పి కొడుతున్నారు.

రుషికొండపై అడుగుపెట్టని జగన్

వాస్తవానికి జగన్మోహన్ రెడ్డిహయాంలో రుషికొండ భవనాలను నిర్మించారు. అవి ప్రభుత్వ పాలన కేంద్రాలుగా చేయడం కోసమే ఆ నిర్మాణాలు అని జగన్ తప్ప మిగతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రులు ప్రకటనలు చేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి 500 కోట్ల నిర్మాణాలకు సంబంధించిన భవనంలో ఇంతవరకు అడుగు పెట్టలేకపోయారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు మాత్రం పలుమార్లు ఆ భవనాల సందర్శనకు వెళ్లారు. ఇలా చెప్పుకుంటూ పోతే జగన్మోహన్ రెడ్డి.. మూడు రాజధానులు అని ప్రకటించుకున్నారు.. విశాఖను పాలనా రాజధానిగా నిర్ధారించారు. కానీ విశాఖకు వెళ్ళింది తక్కువే. కానీ అమరావతిని ఏకైక రాజధాని చేసి.. విశాఖలో పాలనను చేసి చూపిస్తున్నారు చంద్రబాబు. ఈ విషయంలో ఆ ఇద్దరి నేతల మధ్య తేడా అదే.

# జిఎస్టీ సంస్కరణలతో పేద,మధ్య తరగతికి ఊరట

విశాఖపట్నం, దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు,



డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగదారులకు అంతిమంగా మేలు జరుగుతుంది.. వన్ నేషన్- వన్ ట్యాక్స్ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఫెడరల్ వ్యవస్థగా మారింది.. న్యూజెన్ ట్యాక్స్ వల్ల రెండ లక్షల కోట్ల వరకు ప్రజల చేతుల్లో నగదు ఉంటుంది.. పప్పులు, ఉప్పులు సహా అన్నీ 5 శాతం పరిధిలోకి వచ్చేశాయ్ అని వెల్లడించింది. స్థూలంగా మధ్య తరగతికి మేలు చేసే విధంగా రూపొందించాం.. పేద, మధ్య తరగతి, రైతులు, దేశానికి ఉపయోగమైన సెక్టార్స్ ను పిల్లర్స్ గా పెట్టు-కుని జీఎస్టీ రూపకల్పన జరిగింది అని కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ పేర్కొనింది. ఇక, 144 వందే భారత్ రైళ్లు, 60 శాతం కంటే ఎక్కువ హైవేలు, విమానాశ్రయాలు రెట్టింపుతో పాటు- సంక్షేమ పథకాలు, రక్షణ వ్యవస్థ బలోపేతం ఇవన్నీ జీఎస్టీ సొమ్ముతోనే చేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మన డబ్బుని సరిగ్గా వినియోగించే ప్రభుత్వం మనకి కావాలి.. డీబీటీల ద్వారా రూ.3 లక్షల కోట్లు- బోగస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆదా చేశాం.. జీఎస్టీ 2.0 తీసుకొస్తే ఎనిమిదేళ్ల ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసినట్లు- ఒప్పుకుంటున్నారా అని ప్రతిపక్షాలు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లు జీఎస్టీని తీసుకురాకుండా కాలయాపన చేసిన యూపీఏ ప్రభుత్వానికి జీఎస్టీపై మాట్లాడే అర్హత లేదు అన్నారు. వాళ్ల గురించి మాట్లాడాలంటే బూతులొస్తున్నాయి.. రాజకీయంగా బదులిచ్చేందుకు సమయం ఉంది.. ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లపై యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని నిర్మలా సీతారామన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ కీలక నిర్ణయం.. ఇకపై ఈవీఎం బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల కలర్ ఫొటో..!




న్యూఢిల్లీ,ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ బ్యాలెట్ పేపర్ రూపకల్పన, ముద్రణ శైలిని కేంద్ర ఎన్నికల సంఘం సవరించింది. స్పష్టంగా చదవగలిగేలా, చూడగలిగేలా చర్యలు తీసుకున్నది. 1961 ఎన్నికల నిర్వహణ నియమాలలోని రూల్ 49%దీ% సూచనలను కమీషన్ సవరిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో ఈవీఎంలలో అభ్యర్థి పేరు, గుర్తుతో పాటు వారి కలర్ ఫొటోను ప్రదర్శించనున్నారు. ఈ మార్పును బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి అమలు చేయనున్నది. ఎన్నికల ప్రక్రియను మెరుగుపరిచేందుకు ఈసీ ఎప్పటికప్పుడు చొరవ తీసుకుంటున్నది. గత ఆరు నెలల్లో 28 చార్యలు తీసుకున్నది. ఇందులో సర్ అంశం కూడా ఒకటి. ఈవీఎం బ్యాలెట్ పేపర్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. అభ్యర్థుల కలర్ ఫొటోలను ఇకపై ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై ముద్రిస్తారు. అభ్యర్థి ఫొటో స్పష్టంగా కనిపించేలా చార్యలు చేపట్టింది. పేపర్‌పై ఫాంట్ పరిమాణం, నాణ్యత కూడా పెంచనున్నది.అభ్యర్థుల సీరియల్ నంబర్లు, పేర్లు, ఫాంట్ అన్నీ ఒకే పరిమాణంలో ఉంటాయి. తద్వారా అవి సులభంగా చదవగలిగేలా ఉన్నాయి. దానితో పాటు ఈవీఎం బ్యాలెట్ పత్రాలను 70 జీఎస్ఎం పేపర్‌పై ముద్రిస్తారు. అసెంబ్లీ ఎన్నికలకు నిర్ణయించిన ఆర్‌జీబీ పింక్ కలర్ పేపర్‌ను ఉపయోగిస్తారు. ఈ పేపర్ క్వాలిటీ మెరుగ్గా ఉండేలా చార్యలు తీసుకోనున్నారు. ఈ చొరవతో ఓటింగ్ ప్రక్రియ సజావుగా ఉంటుందని ఈసీ నమోదవుతోంది. అదే సమయంలో పారదర్శకత, ఎన్నికలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని చెబుతున్నది. కల్ ఫొటోలు, పెద్ద ఫాంట్, క్వాలిటీ పేపర్ కారణంగా ఓటర్లు ఎలాంటి గందరగోళానికి గురవకుండా ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నది. గ్రామీణ ప్రాంతాలతో పాటు సీనియర్ సిటిజన్లకు ఇంకా ప్రజనం ఉంటుందని నిపుణులు యోచిస్తున్నారు. ఇప్పటి వరకు ఈవీఎంలపై బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు, చిన్న ఫాంట్‌తో అక్షరాల కారణంగా ఇబ్బందులు పడే వారు. కొత్త వ్యవస్థతో ఓటింగ్ ప్రక్రియను మరింత ప్రజాస్వామ్యబద్ధంగా, సజావుగా సాగేలా చేస్తుందని ఈసీ కోరుతోంది.

# మోడీ స్మరణలో నేలా-నింగీ.. రీజనేంటి?!

న్యూఢిల్లీ,ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆసేతు హిమాచలం ఆయనకు శుభాకాంక్షలు తెలిపింది. నేటితో ఆయనకు 75 ఏళ్ల నిండనున్నాయి. 76వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నారు. అయితే.. ప్రస్తుతం జీఎస్టీ తగ్గింపు.. అదేవిధంగా అమెరికాపై సుంకాల యుద్ధం చేస్తున్నారన్న ప్రచారం నేపథ్యంలో మోడీ ప్రభ వెలిగిపోతోంది. దీంతో మోడీకి తిరుగులేదన్న టాక్ కూడా వినిపిస్తోంది. దీనిని గమనించిన.. స్వపక్షమే కాదు.. విపక్షంలోని నాయకులు కూడా మోడీకి అభినందనలతో చెలరేగిపోయారు.సాధారణంగా విపక్షంలో ఉన్న మెజారిటీ నాయకులు మోడీని వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. అందుకే.. ఆయన కు ఇప్పటి వరకు చాలా మంది నాయకులు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పలేదు. కానీ, తొలిసారి.. పార్టీలకు అతీతం గా కూడా మోడీకి శుభాకాంక్షలు చెప్పడం గమనార్హం. దీనికి ప్రధాన కారణం.. నానాటికీ పెరుగుతున్న మోడీ గ్రాఫేనని తెలుస్తోంది. వాస్తవానికి మూడో పర్యాయం అధికారంలోకి రావడమే ఎక్కువనుకునే మన దేశంలో వచ్చిన తర్వాత.. విజయాలు దక్కించుకుంటున్న వైనం కూడా మోడీకి కలిసి వస్తోంది.ఇక, తాజాగా సామాన్యుల మనసు దోచుకునేలా తాము నష్టపోయినా ఫర్వాలేదని భావించి జీఎస్టీలో సంస్కరణలు తీసుకువచ్చారు. అంతేకాదు.. వీటికి ప్రాచుర్యం కూడా కల్పిస్తున్నారు. ఇది దేశవ్యాప్తంగా మోడీ తప్ప.. ఇంకెవరు చేయగలరు..అనే వాదనను బలపడేలా చేస్తోంది. ఇదేసమయంలో అమెరికా విధిస్తున్న సుంకాలకు ఎదురొడ్డు తున్నామని కూడా కేంద్రం ప్రచారం చేస్తోంది. ఇది నిజమే. కానీ, ప్రచారంలో మరింత ఎక్కువగానే ఉంది. ఇది కూడా



వ్యాపారులకు మరింత కలిసి వచ్చింది.మరోవైపు.. స్థానికంపేరుతో మోడీ చేస్తున్న వ్యాఖ్యలు.. భాషలకు అతీతంగా.. రాష్ట్రాలకు అతీతంగా కూడా ఆయనను ప్రజలకు చేరువ చేసిన మాట.. చేస్తున్న మాట కూడా వాస్తవం. స్థానిక భాషలను ప్రోత్సహిస్తున్నారు. స్థానిక ఉత్పత్తులకు మార్కెట్లు కల్పిస్తున్నారు. ఇవన్నీ.. అనేక రాష్ట్రాల ప్రజలు ఉత్సాహం కలిగిస్తున్నాయి. ఇదేసమయంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరగకపోవడం కూడా.. ఆశ్చర్యకరం. దీంతో మోడీ మినహా..(ఇప్పుడున్న పరిస్థితిలో) మరో నాయకుడు లేడన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే మోడీ పేరు.. ఆయన నామస్మరణ నేలా.. నింగీ.. అన్నట్టుగా వినిపిస్తుండడం గమనార్హం.

# పండగ ఏదైనా తీన్మార్ ఉండాల్సిందే



హైదరాబాద్, గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు డప్పు కళాకారులకు ఆదరణ పెరుగుతోంది. దీంతో ఈ వృత్తిలోకి రావాలనుకుంటున్న వారు కులమతాలకు అతీతంగా వచ్చి చేరుతున్నారు. తగిన శిక్షణ తీసుకుంటున్నారు. ఇప్పుడునగరంలో పలుచోట్ల దీనికి శిక్షణ కూడా ఇస్తున్నారు. శుభాశుభ కార్యక్రమాలకు వీరు హాజరవుతున్నారు. దీంతో వీరికి తగిన ఉపాధి దక్కుతోంది. ముఖ్యంగా పడగల్లో వీరికి ఆదరన పెరిగింది. ప్రధానంగా వినాయక నవరాత్రులు మొదలునిమజ్జనం వరకు అందరికీ పండగే. వారు దరువేసి డప్పుపై తీన్మార్ వాయిస్తే.. ఒళ్లు పూనకం వచ్చినట్టు ఊగిపోవాల్సిందే... వారి డప్పు మోగిస్తే... ఎదురుగా ఉన్న ప్రతి మనిషి నాట్యం చేయాల్సిందే.... గ్రామీణ డప్పు కళాకారుల ప్రతిభ ఇప్పుడు పట్టణాలకు వ్యాప్తి చెందింది. దీంతోపాటు ఎక్కడికి వెళ్లినా వారు తమకు ఉపాధి దక్కడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ డప్పు కళాకారులకు వివిధ సందర్భాల్లో పట్టణాలకు వచ్చి తమ సత్తా చాటుతున్నారు. దీంతో వారి ఉపాధికి ఢోకా లేకుండా పోయింది. కార్యక్రమం లేదా పండగ లేదా జాతరేదైనా ఇప్పుడు వారు ముందుంటున్నారు. బోనాల జాతర,వినాయక నిమజ్జనం, దసరా ఉత్సవాలు ఇలా వివిధ రకాల పండుగలకు సంబంధించి గ్రామీణ డప్పు కళాకారులు బాగా ప్రాచుర్యం పొందారు. ఇటీవల వీరంతా గణనాథుల నిమజ్జనంలో భాగంగా జంటనగరాలతో పాటు పట్టణాల్లో సత్తా చాటారు. ఇలా డప్పు కళాకారులు గ్రామాల నుంచి బతుకు దెరువును వెతుక్కుంటూ పట్టణాలు, నగరాలకు తరలి వచ్చారు. నగరంలోని బ్యాండ్ వాయించే కళాకారులు ఎక్కువ మొత్తంలో పైకాన్ని వసూలు చేయడంతో ఉత్సవ నిర్వాహకుల దృష్టి గ్రామీణ కళాకారులపై పడింది. గ్రామీణ కళాకారులైతే తక్కువకు వస్తారని నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిర్వాహకులు గ్రామీణ కళాకారుల వద్దకు వస్తున్నారు. ఇలా గత కొంత కాలంగా నిమజ్జన ఉత్సవాలకు హైదరాబాద్ చుట్టు పక్కల జిల్లాలైన మెదక్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి తీన్మార్ వాయించే డప్పుల కళాకారులు వస్తున్నారు. అదే కోవలో ఈ సంవత్సరం కూడా వివిధ జిల్లాల నుంచి బృందాలుగా ఏర్పడి వందలాది మంది వచ్చి సికింద్రాబాద్‌లోని జింఖానా పరేడ్ మైదానం గోడ పక్కన సేద తీరుతూ ఉపాధిని వెతుక్కుంటున్నారు. డప్పులు దరువేసి నాలుగు రూపాయలు సంపాదించవచ్చనే ఆశతో పని కోసం ఎదురు చూస్తున్నారు. అయితే వందల కిలోమీటర్ల దూరం నుంచి వందలాది రూపాయల చార్జీలు పెట్టుకొని కళాకారులు కడుపు చేతబట్టుకొని ఎంతో ఆశతో నగరానికి వచ్చి ఉపాధి పొందుతున్నారు. కళాకారులకు ఒక్కరికి రూ.వేయి నుంచి రూ.1500ల వరకు గిట్టుబాటు అవుతోంది.

## ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్,ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు- నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు.

# విమాన ప్రమాదంపై తుది నివేదిక వచ్చేది ఎప్పుడంటే..!



అహ్మదాబాద్:అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరిగి 3 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు తుది నివేదిక రాలేదు. ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు సంస్థలు ఇంకా బయటపెట్టలేదు.ఏఏఐబీ మాత్రం 15 పేజీల ప్రాథమిక రిపోర్టు ను బయటపెట్టింది. ఈ నివేదికలో ఇంధన స్విచ్‌లు దగ్గర సమస్య వచ్చినట్లుగా పేర్కొంది. రెండు స్విచ్‌లు ఆగిపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లుగా పేర్కొంది. అయితే ఈ స్విచ్‌లను పైలట్ ఉద్దేశపూర్వకంగానే ఆపేసినట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ వాదనలను పైలట్ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. తుది నివేదిక రాకుండా తప్పుడు కథనాలు ఎందుకు ప్రచారం చేస్తారంటూ మండిపడ్డాయి.అయితే ఎయిరిండియా విమాన ప్రమాదంపై ఏఏఐబీ తుది నివేదికను ఈ ఏడాది చివరి నాటికి సమర్పించే అవకాశం ఉన్నట్లు వర్గాలు పేర్కొన్నాయి. దర్యాప్తు చివరి దశకు వచ్చిందని.. ఈ సంవత్సరం చివరి నాటికి తుది నివేదికను సమర్పించే అవకాశం ఉందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వర్గాలు మీడియాతో పేర్కొన్నాయి. రెండు బ్లాక్ బాక్స్‌లపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని.. ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com